# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ గురువారం, 09 - అక్టోబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 71 పేజీలు 08 వెల : 6/-



## ఛలో బస్ భవన్ పేరుతో రాజకీయ కుట్రలు



**ఆర్టీసిని విధ్వసం చేసిన వారి మొసలి కన్నీరు**

**బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
బీఆర్ఎస్ పార్టీ చేపట్టబోతున్న ఛలో బస్ భవన్ కార్యక్రమంపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఛలో బస్ భవన్ చేపట్టేవారు ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. ఛలో బస్ భవన్‌తో అనవసరమైన రాజకీయ కుట్రకు తెరలేపుతున్నారని ఆరోపించారు. ఆర్టీసీ కార్మికులపై కేసులు పెట్టిన వాళ్లు ఈ రోజు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. గతంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే మాజీ సీఎం కేసీఆర్ కనీసం పట్టించుకోలేదని గుర్తు చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం గాంధీ భవన్‌లో మాట్లాడారు.. ఆర్టీసీపై బీఆర్ఎస్ నేతలు రాజకీయం చేస్తున్నారని పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఆర్టీసీలో అనేక సంస్కరణలు తీసుకువచ్చామని తెలిపారు. ఆర్టీసీ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సంరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ బకాయిలను తాము కడుతున్నామని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం గుడిని, గుడి లింగాన్ని మింగినట్టు ఆర్టీసీని పూర్తిగా ధ్వంసం చేసిందని విమర్శించారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఛార్జీలు పెంచలేదని స్పష్టం చేశారు. ఆర్టీసీ పరిరక్షణ కోసం కొంత ఛార్జీలు పెంచామని పేర్కొన్నారు.



## స్థానిక ఎన్నికలపై స్టే ఇవ్వని హైకోర్టు

**పిటిషనర్లు, ప్రభుత్వ లాయర్ల మధ్య వాడీవేడిగా వాదనలు**

**కేసులో 30 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 9ని కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన బుట్టెంగారి మాధవరెడ్డితో పాటు మరికొందరు పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా తమ వాదనలు కూడా వినాలంటూ కాంగ్రెస్, సీపీఐ సహా మరి కొందరు బీసీ నాయకులు 30 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. వీటన్నింటిపై చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మోహియుద్దీన్ డివిజన్ బెంచ్ బుధవారం సుదీర్ఘంగా విచారణ జరిపింది. తొలుత పలువురు లాయర్లు ఒకేసారి వాదనలకు సిద్ధమవడంతో హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. బీసీ రిజర్వేషన్లు సీరియస్ అంశమనీ, తమ సహనాన్ని పరీక్షించొద్దని హితవు చెప్పింది. తర్వాత పిటిషనర్ల తరఫున సీనియర్ లాయర్లు కే వివేక్‌రెడ్డి, బీ మయూర్‌రెడ్డి, జె ప్రభాకర్ తదితరులు వాదనలు ప్రారంభించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదన్నారు. బీసీ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 42 శాతానికి పెంపు చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. డెడికేటెడ్ కమిషన్ చేసిన సిఫార్సులకు అనుగుణంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చట్ట వ్యతిరేకమన్నారు. అశాస్త్రీయ గణాంకాలతో 50 శాతం దాటిన రిజర్వేషన్ల నిర్ణయాన్ని రద్దు చేయాలని కోరారు. రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీం కోర్టు మూడు వేర్వేరు కీలక కేసుల్లో వెలువరించిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని సుప్రీం కోర్టు చెప్పిందన్నారు. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చట్టం కూడా చేసిందన్నారు. దీనిని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సవరణ చేయడంతో ఈ వివాదం వచ్చిందన్నారు. షెడ్యూల్ ప్రాంతాల్లోని ఎస్టీలకు మేలు జరిగేలా రిజర్వేషన్లు 50 శాతానికి పెంచొచ్చని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. ఈ మేరకు కృష్ణమూర్తి అండ్ అదర్స్ వర్సెస్ ఇండియా కేసులో తీర్పు చెప్పిందన్నారు. మరాఠా రిజర్వేషన్ల అంశంలోనూ 50 శాతం దాటిన రిజర్వేషన్లను సుప్రీంకోర్టు కొట్టేసిందన్నారు. రాష్ట్రంలో ఎస్టీలు మాత్రమే ఉన్న ప్రాంతాలు లేవనీ, సుప్రీం కోర్టు తీర్పుల ప్రకారం రాష్ట్రంలో రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదన్నారు.

## ముంబైలో మరో అంతర్జాతీయ విమానాశ్రయం

**అత్యాధునిక ఎయిర్‌పోర్టుకు ప్రధాని ప్రారంభం..రూ.19,650 కోట్లతో అదానీ ఎయిర్‌పోర్ట్స్, సిడ్కో నిర్మాణం**



**ముంబై:** అత్యాధునిక నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం ఫేజ్-1 అందుబాటులోకి వచ్చింది. దీనిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడిక్కడ ప్రారంభించారు. అదానీ ఎయిర్‌పోర్ట్స్, సిడ్కో మధ్య పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో రూ.19,650 కోట్లతో దీనిని నిర్మించారు. దీని వార్షిక ప్రయాణికుల సామర్థ్యం 9 కోట్లు. హెవీ కార్గో హ్యాండ్లింగ్ కెపాసిటీ 3.25 మిలియన్ మెట్రిక్ టన్నులు ఉండనుంది. ముంబై మెట్రో పాలిటన్ ప్రాంతంలో ఇది రెండో అంతర్జాతీయ విమానాశ్రయం. ఛత్రపతి శివాజీ ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్ట్‌లో రద్దీని దృష్టిలో పెట్టుకుని బహుళ విమానాశ్రయ వ్యవస్థ ద్వారా గ్లోబల్ సిటీస్‌లో ముంబై ప్రతిష్టను మరింత పెంచే లక్ష్యంతో ఈ ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించారు. కాగా, ముంబై మెట్రో లైన్-3కి చెందిన ఫేజ్ 2బిను కూడా ప్రధానమంత్రి ప్రారంభించారు. అచార్య అత్రే చౌక్ (ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మినల్ దగ్గర) నుంచి కఫే పెరేడ్ వరకూ ప్రయాణం సాగించే ఈ నిర్మాణానికి రూ.12,200 కోట్లు ఖర్చు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ సందర్భంగా ముంబై వన్ యాప్‌ను కూడా ప్రారంభించారు. తద్వారా ప్రయాణికుల పలు ప్రయోజనాలు పొందవచ్చు. నైపుణ్యం, ఉపాధి, వ్యవస్థాపకత, ఆవిష్కరణ శాఖ ఆధ్వర్యంలో మహారాష్ట్రలో షార్ట్-టర్మ్-ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాంను కూడా ప్రధాని ప్రారంభించారు. దేశంలో అత్యంత రద్దీగా ఉండే ముంబయి ఎయిర్‌పోర్టు పై భారాన్ని తగ్గించేందుకు గాను ఈ అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చింది. సరికొత్త ఆకారంతోపాటు లగ్జరీ సదుపాయాలతో భవిష్యత్తు తరాలకు అనుగుణంగా దీన్ని రూపొందించారు. ముంబయితోపాటు పుణె, కొంకణ్ ప్రాంతాలకు వాణిజ్య, పర్యాటకానికి మరింత ఊతం ఇస్తుందని అశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముంబయి దక్షిణానికి 37 కి.మీ దూరంలో ఉన్న ఉల్వేలో ఈ విమానాశ్రయం నిర్మించారు. పబ్లిక్-ప్రైవేటు భాగస్వామ్యంలో ఈ ప్రాజెక్టును చేపట్టారు. రూ.19,650 కోట్లతో ప్రాజెక్టు తొలిదశ పూర్తి చేశారు. ప్రస్తుతం ఒక టెర్మినల్ అందుబాటులోకి రాగా... ప్రాజెక్టు పూర్తయ్యే నాటికి నాలుగు టెర్మినళ్లు ఉండనున్నాయి. 1160 హెక్టార్లలో ఈ విమానాశ్రయం విస్తరించి ఉంది. రన్‌వే పొడవు 3700 మీటర్లు. ఇలాంటివి రెండు రన్‌వేలు ఉన్నాయి. లోటస్ ఆకారంలో ఉన్న ఈ విమానాశ్రయం.. భవిష్యత్తు తరాల ఆలోచనలకు అనుగుణంగా ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఈ డిజైన్‌కు బ్రిటిష్ అర్కిటెక్చరల్ సంస్థ జహా హదీద్ రూపకల్పన చేసింది. ప్రారంభంలో ఏటా 2 కోట్ల మంది ప్రయాణికులకు సేవలందించనుండగా.. ప్రాజెక్టు మొత్తం పూర్తయితే ఏడాదికి 9 కోట్ల మంది ప్రయాణికులకు సేవలందించే సామర్థ్యం ఉంటుందని అంచనా. ప్రస్తుత వార్షిక కార్గో సామర్థ్యం 0.5 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండగా.. రానున్న రోజుల్లో 3.25 మిలియన్ మెట్రిక్ టన్నులు కార్గో సేవలు అందించేలా నిర్మిస్తున్నారు. ప్రముఖుల కోసం లాంజ్‌లు, చిన్నారుల కోసం ప్రత్యేక జోన్లు, డిజిటల్ తెరలు, ప్రయాణికుల స్వల్పకాలిక విడిది కోసం ఎయిర్‌పోర్టులోపల ఓ హోటల్ తదితర సదుపాయాలు ఉన్నాయి. ప్రారంభ కార్యక్రమంలో సిఎం ఫడ్నవీస్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నవీన్‌యాదవ్‌కే కాంగ్రెస్ టికెట్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ శాసనసభ నియోజక వర్గానికి నవంబర్ 11న జరగబోయే ఉప ఎన్నికకు తన అభ్యర్థిగా అధికార కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్‌ను ఎంపిక చేసింది. ఈ మేరకు ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ బుధవారం రాత్రి ఢిల్లీలో ప్రకటన విడుదల చేశారు. నవీన్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు ఖర్గే ఆమోదించినట్లు కె.సి. వేణుగోపాల్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొ న్నారు. పోటీ నుంచి బొంతు రాంమోహన్ తప్పుకోవడంతో నవీన్‌కు మార్గం సుగమమైంది.




## ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి

**పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపే లక్ష్యం**

**పార్టీ నేతలకు కెటిఆర్ దిశానిర్దేశం**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయానికి కృషి చేయాలని భారత రాష్ట్ర సమితి నేతలకు కేటీఆర్, హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, దాన్ని సమర్థంగా ఉపయోగించుకోవాలన్నారు. ఈమేరకు బుధవారం సమావేశం నిర్వహించారు. మాగంటి సునీత, దివంగత మాగంటి గోపీనాథ్ సోదరుడు వజ్రనాథ్ తదితర పార్టీ నేతలు హాజరయ్యారు. ఎన్నికల బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌ఛార్జిలు సమన్వయంతో పనిచేయాలి. ఎవరికి వారు తమకు అప్పగించిన డివిజన్లలో పూర్తిస్థాయిలో బాధ్యతలు నిర్వర్తించాలి. బాకీ కార్డుల ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పాదయాత్రలు నిర్వహించాలి. బూత్ కమిటీలు నిరంతరం ఓటర్లతో సంప్రదింపులు జరపాలి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలిస్తేనే రాష్ట్ర ప్రభుత్వానికి చెక్ పడుతుందని పేర్కొన్నారు. ప్రచారం చివరి దశలో రోడ్ షోలు నిర్వహించాలని నిర్ణయించారు. పార్టీ అధినేత కేసీఆర్ కూడా ప్రచారానికి రావాలని కొందరు నేతలు ప్రతిపాదించినట్లు సమాచారం. అయితే దీనిపై తదుపరి ఆలోచన చేస్తామని అన్నారు. అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ వాటిని నెరవేర్చడంలో విఫలం అయ్యిందన్నారు.

## పొన్నం క్షమాపణ



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య తలెత్తిన వివాదం ఎట్టకేలకు పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పడంతో సమసిపోయింది. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ బుధవారం ఉదయం మంత్రులు ఇద్దరితో సమావేశం ఏర్పాటు చేసారు. సమావేశానికి ముందు తన వ్యాఖ్యల పట్ల వి చారం వ్యక్తం చేస్తోన్నట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. అయితే క్షమాపణకు తప్ప దేనికి అంగీకరించేది లేదని మరోమంత్రి అడ్లూరి లక్ష్మణ్ పట్టుబట్టారు. దీంతో తన వద్ద జరిగే సమావేశానికి వస్తే క్షమాపణ చెప్పిస్తానని మహేశ్‌కుమార్ గౌడ్ హామీ ఇచ్చిన తర్వాతనే అడ్లూరి లక్ష్మణ్ ఈ సమావేశానికి వెళ్లినట్టు పార్టీ వ ర్గాల సమాచారం. పై ఇద్దరు మంత్రులతో మహేశ్‌కుమార్ గౌడ్ ఇంట్లో జరిగిన స మావేశానికి వీరిద్దరి తరఫున పార్టీ సీనియర్ నాయకులు హాజరయ్యారు. 'నేను అనని మాటలను మీడియా వక్రీకరించడం వల్ల అడ్లూరి బాధపడ్డారని తెలిసింది. ఒక బీసీ నాయకునిగా ఏ వర్గం పట్ల తనకు చులకన భావం లేదు. తనది అలాంటి మనస్థత్వం కూడా కాదు. మేమంతా ఒకే కుటుంబం. పార్టీలో మొదటి నుంచి అన్నదమ్ముల్లా కలిసిపని చేసాం. ఇక ముందు కూడా అదేమాదిరిగా కలిసి ఉంటాం, కలిసి పనిచేస్తాం. తన వ్యాఖ్యలు ఒకవేళ బాధకలిగిస్తే అందుకు వ్యక్తిగతంగా నేను అడ్లూరికి క్షమాపణ చెబుతున్నాను' అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దీంతో ఈ వివాదం ఇక్కడితో ముగిసిందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ప్రకటించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కష్టపడి పై కొచ్చిన నేతలని మహేశ్‌కుమార్ అన్నారు. ఈ సమస్య ఇంతటితో సమసిపోవాలని యావత్ మాదిగ సామాజిక వర్గానికి విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. మంత్రులు ఎక్కడ మాట్లాడినా కూడా బాధ్యతాయయుతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా మహేశ్‌కుమార్‌గౌడ్ హితవు పలికారు. మంత్రి అడ్లూరి పొన్నం ప్రభాకర్ తనను క్షమాపణ కోరడంతో ఈ సమస్య ఇంతటితో సమసిపోయిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
09-10-2025
2

## రిటైర్డ్ ఉద్యోగుల పట్ల వివక్షతతో ఆర్థిక ప్రయోజనాలు దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నాయి

### తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్ రావు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రిటైర్డ్ ఉద్యోగుల పట్ల వివక్షతను ప్రదర్శిస్తూ, ఆర్థిక ప్రయోజనాలు దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నాయని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్ రావు ఆరోపించారు. బుధవారం పెన్షనర్ల భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన చట్టం మూలంగా పెన్షనర్లకు ఇకపై డి ఎ లు కానీ పెన్షన్ రీవిజన్ గాని జరిగే అవకాశం లేదని ఆయన ఆరోపించారు. వృద్ధాప్యంలో ఉన్న పెన్షనర్ల పై ఇది సరాఘాతమని ఆయన అన్నారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా అక్టోబర్ 10న పాత కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఉదయం 10:30 గంటలకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల అందరూ ధర్నాను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఈవీఎల్ నారాయణ, ప్రధాన కార్యదర్శి మదన్ మోహన్, నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి సాంబశివరావు, జిల్లా నాయకులు లలిత, లావు వీరయ్య, లక్ష్మీనారాయణ, బాల దుర్గయ్య, అహమ్మద్ పాల్గొన్నారు.

## టిజిఎస్ఆర్టీసీ నిజామాబాద్‌లో లక్కీడ్రా విజేతల ప్రకటన

### ముఖ్య అతిథిగా హాజరై ప్రకటించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

టీజీఎస్ఆర్టీసీ నిజామాబాద్ రీజియన్ ఆధ్వర్యంలో దసరా పండుగ శుభ సందర్భంగా ప్రయాణికుల కోసం ప్రత్యేక లక్కీ డ్రా స్కీమ్ ను సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 6 వరకు ప్రకటించారు. ఈ లక్కీ డ్రా స్కీమ్ బుధవారం డ్రా బాక్స్ ను ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్రా ద్వార ముగ్గురు విజేతలను వెల్లడించారు. ఇందులో భాగంగా విజేతల నగదు బహుమతులను ముఖ్య అతిథిగాధరైన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ప్రకటించారు. ప్రథమ బహుమతి విజేత (టికెట్ నంబర్ : 2111635586) యస్. చంద్రయ్య రూ. 25,000లు, ద్వితీయ బహుమతి విజేత (టికెట్ నంబర్ : 2013736612) షేక్ బాబర్ రూ.15,000లు, తృతీయ బహుమతి విజేత (టికెట్ నంబర్ : 2141039273) ఏ. రాంప్రసాద్ రూ.10,000లు ప్రకటించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..,ప్రజలు ఎల్లప్పుడూ ప్రభుత్వ రవాణా సంస్థ సేవలను వినియోగించుకోవాలని, టీజీఎస్ఆర్టీసీ ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ టి. జోస్నా ప్రతి ప్రయాణి కుడి సహకారమే సంస్థ విజయానికి మూలాధారమని, ప్రయాణికుల ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ యస్. మధు సూదన్, పి.ఓ టి. పద్మజ,ఏవో పరమాత్మ, డిప్యూటీ సూపరింటెండెంట్ యం. ఆనంద్ బాబు, డిపో మేనేజర్లు, అధికార సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూపతి రెడ్డిని పరామర్శించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి పరామర్శించారు. ఇటీవల ఎమ్మెల్యే భూపతి రెడ్డి తల్లి లక్ష్మి నర్సమ్మ మరణించిన విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ బుధవారం నగరంలోని బైపాస్ రోడ్డులో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రేకులపల్లి లక్ష్మీ నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రగాఢ సానుభూతి తెలిపి, అమ్మ లక్ష్మీ నర్సమ్మ ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని కోరారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ పద్మ రెడ్డి, బీజేపీ జిల్లా కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాజేశ్వరి, బీజేపీ నాయకులు, బీజేపీ కార్యకర్తలు ఉన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను ఆదరించండి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ వివిధ స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయించినట్లు పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పైన నిత్యం పోరాటం చేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను ఆదరించాలని ఆయన ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఘనంగా బిజెపి నియంతృత్వ విధానాలతో పాటు ప్రజల్లో విద్వేషాలను రెచ్చగొట్టే పద్ధతుల్లో వైఖరిని కొనసాగిస్తుందని, అందువల్ల బిజెపిని ఓడించటానికి ప్రజలు సన్నద్ధం కావాలని అన్నారు. జరగబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ బలం ఉన్నచోట అభ్యర్థులను నిలబెట్టాలని మతోన్మాద శక్తులను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. తాము పోటీ చేయని చోట్ల ఓడించే శక్తులకు అండగా ఉంటామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు జర్పటంలోనూ ప్రభుత్వం సరైన ఆలోచన చేయటం లేదని, ఇప్పటికీ అయినా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు జరపటంపై దృష్టి కేంద్రీకరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలు తగిన తీర్పును ఇస్తారని ఆయన అన్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రజా సమస్యలపై స్పందించే వారిని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై పోరాటం చేసే వారిని ఆద రించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ పైన దాడిని తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా రాజ్యాంగం పైన భారత న్యాయ వ్యవస్థ పైన దాడిగా భావి స్తున్నట్లు ఆయన అన్నారు. జస్టిస్ గోవా పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ద వెంకట రాములు, వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు నన్ను సబ్, సుజాత, జంగం గంగాధర్ తదితరులున్నారు.

## సమాచార హక్కు చట్టం అమలులో జిల్లాను ఆదర్శంగా నిలపాలి

### అవగాహన సదస్సులో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

పారదర్శకత, జవాబుదారీతనం కోసం ఉద్దేశించిన సమాచార హక్కు చట్టాన్ని అన్ని ప్రభుత్వ శాఖలలో సమర్థవంతంగా అమలు చేస్తూ నిజామాబాద్ జిల్లాను ఆదర్శంగా నిలుపాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. ఆర్.టి.ఐ వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయగా, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., సబ్ కలెక్టర్లు, ఆర్డీఓల నేతృత్వంలో గురువారం నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ లలో డివిజనల్ స్థాయిలో, శుక్రవారం తహసిల్దార్ల ఆధ్వర్యంలో అన్ని మండల కేంద్రాలలో మండల స్థాయిలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమాలకు ఆయా శాఖల పీ.ఐ.ఓలు, ఏ.పీ.ఐ.ఓలు తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలన్నారు. ప్రతి ఒక్కరు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. ఆర్.టి.ఐ చట్టంలోని నిబంధనలను చక్కగా ఆకళింపు చేసుకుని, పక్కాగా అమలు అయ్యేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పౌర సమాచార అధికారి (పీ.ఐ.ఓ), సహాయ పౌర సమాచార అధికారి (ఏ.పీ.ఐ.ఓ), అప్పిలేట్ అధికారి వివరాలతో కూడిన సమాచార హక్కు చట్టం బోర్డును విధిగా ప్రదర్శించాలని ఆదేశించారు. అధికారులు మారిన సందర్భాలలో వెంటవెంటనే ఆ సమాచారాన్ని అప్డేట్ చేయాలని అన్నారు. అదేవిధంగా ఆర్.టి.ఐ అమలుకు సంబంధించి తప్పనిసరిగా రిజిస్టర్ ను నిర్వహిస్తూ, ఎప్పటికప్పుడు వివరాలను అందులో పొందుపరచాలని సూచించారు. 4(1బి) రిజిస్టర్లోని సమాచారంతో కూడిన బుక్ లెట్ ను అన్ని కార్యాలయాలలో అందుబాటులో ఉంచాలని, పీరియాడికల్ రిపోర్ట్స్ ను క్రమం తప్పకుండా సేకరించాలని, కనీసం ప్రతి మూడు మాసాలకు ఒకసారి ఆర్.టి.ఐ అమలుపై సమీక్ష జరపాలని అన్నారు. పై అంశాలను పాటిస్తున్నారా లేదా అన్నది నిశితంగా పర్యవేక్షణ జరుపుతామని కలెక్టర్ తెలిపారు. సమాచార హక్కు చట్టంలోని నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, దరఖాస్తులను నిర్ణీత కాలవ్యవధి లోపు పరిష్కరించాలని అన్నారు. దరఖాస్తుదారు రెండవ అప్పిలేట్ అథారిటీకి వెళ్లే ఆస్కారం లేకుండా కోరిన సమాచారాన్ని నిర్ణీత ఫార్మాట్ లో అందించాలని, సమాచారం అందించే సమయంలో విచక్షణతో వ్యవహరిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆర్.టి.ఐ దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావిస్తూ, అనవసర కాలయాపన చేస్తే జరిమానాలకు గురి కావాల్సి వస్తుందని, ఇది పదోన్నతులు, ఇంక్రిమెంట్లు వంటి వాటిపై కూడా ప్రభావం చూపే ప్రమాదం ఉంటుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆర్.టి.ఐ అమలులో నిర్లిప్త ధోరణికి అవకాశం లేకుండా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని హితవు పలికారు. దరఖాస్తుదారు కోరిన విధంగా నిర్ణీత వ్యవధిలో పారదర్శకంగా ఖచ్చితమైన సమాచారాన్ని యధాతథంగా అందించాలని అన్నారు. సమాచారం ఇవ్వడానికి తిరస్కరిస్తే అందుకు గల కారణాన్ని స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. అవగాహన సదస్సులలో పాల్గొని, ఆర్.టి.ఐ చట్టం గురించి ఆకళింపు చేసుకుని, అన్ని కార్యాలయాలలో పకడ్బందీగా అమలయ్యేలా చూడాలన్నారు. కాగా, రిసోర్స్ పర్సన్లు కిషన్, కృష్ణాజీ సమాచార హక్కు చట్టంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఆర్.టి.ఐ అమలు విషయంలో సాధారణంగా జరిగే పొరపాట్లు ఏమిటీ, వాటిని ఎలా నియంత్రించుకోవాలి, దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని అందించే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి తదితర అంశాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ సందీప్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ అన్ని శాఖల జిల్లా అధికారులు, పీ.ఐ.ఓలు, ఏ.పీ.ఐ.ఓలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు చాందసవాదానికి వ్యతిరేకంగా నిరంతరం పోరాడాలి

### పిఓడబ్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగ




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మహిళలు తమ చాందసవాదానికి వ్యతిరేకంగా నిరంతరం పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగ పిలుపునిచ్చారు. ప్రగతిశీల మహిళా సంఘం నిజామాబాద్ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జిల్లా కేంద్రంలో నీలం రామచంద్రయ్య భవన్ లో నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు పి వో డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ అధ్యక్షత వహించారు.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం అనేక మూఢ విశ్వాసాల విష వలయంలో కుల, మత చాందస వాదంతో మనుషుల మధ్య అనేక అంతరాలను సృష్టించి ప్రజలను వాస్తవాల నుంచి దూరం చేస్తూ ప్రజలను, ముఖ్యంగా మహిళలను కేవలం ఓటు బ్యాంకు లాగా ఉపయోగించుకుంటున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.నిత్యం దేశంలో మహిళలపై దాడులు హత్యలు అత్యాచారాలు జరుగుతున్నాయని, మానవ మృగాలుగా మార్చే అశ్లీల సాహిత్యాన్నీ, మద్యాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధించాలని డిమాండ్ చేశారు. సనాతన ధర్మం, మను ధర్మాన్ని పునఃప్రతిష్టిస్తూ మహిళలను తిరోగమనం వైపు తీసుకెళ్తున్నారని అన్నారు.

### స్వయం నిర్ణయాధికారం కోసం మహిళలు ఐక్యంగా పోరాడాలి..

### రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి. సరిత

రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి. సరిత మాట్లాడుతూ స్త్రీలు అనేక రంగాలలో ఆర్థిక, రాజకీయ లైంగిక దోపిడీకి గురవుతున్నారనీ, కార్పొరేట్ పెట్టుబడిదారి కంపెనీలు వస్తువుల ప్రకటనల కోసం స్త్రీలను, శరీరాలను మార్కెట్ చేస్తూ వ్యాపారం చేస్తున్నారని అన్నారు. మహిళల సమస్యలను పరిష్కరించుకోవడానికి, స్వయం నిర్ణయాధికారం కోసం మహిళలు ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని, ప్రగతిశీల మహిళా సంఘం నిరంతరం మహిళలు చైతన్యం కావడానికి అనేక సదస్సులను, చర్చలను, శిక్షణ తరగతులను నిత్యం నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణా తరగతులలో ప్రగతి శీల మహిళ సంఘం జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సుప్రియ, నగర అధ్యక్ష కార్యదర్శులు జి. సంజన, నీలం లక్ష్మీ, చిట్టెక్క, లక్ష్మీ, రాధ, అనంత, స్వప్న తదితదిరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి దుర్మార్గపు చర్య

### దాడీకి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అత్యున్నత ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేయడాన్ని తాము తీవ్రంగా అందిస్తున్నామని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బంగారు సాయిలు పేర్కొన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయిపై బూటుతో దాడి జరిపిన మతోన్మాది రాకేష్ కిషోర్ ను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా బిజెపి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఈ సంఘటనను మొదట ఖండించాలని దళిత సోషల్ వర్కర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బంగారు సాయిలు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి. ఆర్గవాయి పై దాడి జరిపిన అతనిపై న్యాయవాది ప్రవర్తనను మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు సుంకరి మోహన్ నిరసన తెలిపారు. అత్యున్నత న్యాయస్థానంలో జడ్జిపై దాడి జరిపిన ఆ వ్యక్తిని కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించి మళ్లీ ఎవరు ఇలాంటి ఘటనకు పాల్పడకుండా చూసేలా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు హుస్సేన్, కేష్ పల్లి రవి, మేకల అశోక్, మాల మహానాడు మహిళా అధ్యక్షురాలు సోనీ, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## బహుజన డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్‌గా తలారె సంజయ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బహుజన డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ బిడిఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కన్వీనర్ గా తలారె సంజయ్ ను నియమించినట్లు బీడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల సాయి కృష్ణ ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు.నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణానికి చెందిన టి. సంజయ్ వామపక్ష విద్యార్థి ఉద్యమాల ద్వారా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి సల్పిన అనుభవం ఉన్న సంజయ్ బహుజన వామపక్ష దృక్పథం కలిగిన బీడిఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమాన్ని జిల్లావ్యాప్తంగా నిర్మాణం చేస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

TIMES OF VARTHA (09-10-2025)_times of varha main (13-2).qxd 10/9/2025 6:17 AM Page 3

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
09-10-2025


# "తెలంగాణ జానపద, ఉద్యమ కళాకారులకు అండగా ఉంటా"

**వారి హక్కుల సాధన కోసం ఉద్యమిస్తా**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



తెలంగాణ జానపద, ఉద్యమ కళాకారులకు అండగా నిలుస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హామీ ఇచ్చారు. బుధవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో తెలంగాణ జానపద, ఉద్యమ కళాకారులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.., తెలంగాణ వారసత్వ జానపద కళారూపాలను కాపాడుతూ రేపటి తరాలకు తెలియజేస్తోన్న కళాకారులు దుర్భర పరిస్థితుల్లో జీవనం సాగించడం విచారకరమన్నారు. కళాకారులకు గుర్తింపు కార్డులు, పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒగ్గు డోలు, కోలాటం, బుర్రకథ, ఒగ్గు కథ, చిందు యక్షగానం, బంజారా కడ్డి తంత్రి, కూన పులిపటం, శారద కథలు, హరికథ, గోండి, తోటి, ఆదివాసీ, కిన్నెర తదితర జానపద కళారూపాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. జానపద కళల పరిరక్షణకు ప్రత్యేక పాలసీ రూపొందించి అమలు చేయాలన్నారు. జానపద కళారూపాలను కళా కారులు ప్రదర్శించారు. కల్వకుంట్ల కవిత కళాకారులతో పాటు గొంతు కలిపి పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జానపద సకల కలల పరిరక్షణ జేఏసీ స్టేట్ ప్రెసిడెంట్ మురళీధర్ దేశ్ పాండే, వందలాది మంది కళాకారులు పాల్గొన్నారు.

# జిల్లా హెూంగార్డ్స్ విభాగానికి రేయిన్ కోర్ట్స్ అందజేసిన పోలీసు కమిషనర్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

వర్షాకాలంలో, చలికాలంలో విధుల నిర్వహణ కష్టమవుతున్న ముందు జాగ్రత్తలో భాగంగా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య నిజామాబాదులోని 362 మంది హెూంగార్డ్స్ కు రేయిన్ కోర్ట్స్ అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలంలో, చలికాలం సమీపిస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు ఈ రేయిన్ కోర్ట్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని, విధి నిర్వహణలో కూడా క్యారీ చేసి అవసరనిమిత్తం ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డీ.సీ.పీ(ఏ.ఆర్) రామచంద్ర రావు, హెూంగార్డ్స్ విభాగం రిజర్వ్ ఇన్స్పెక్టర్ సతీష్, హెూమ్ గార్డ్స్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎడపల్లి మండలంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ దత్తాత్రి ఐకేపీ ఏపీఎం రాజేందర్ బుధవారం ప్రారంభించారు. ఎడపల్లి మండల కేంద్రంతో పాటు, మంగళ్ పహాడ్, ధర్మారం ఒడ్డాపల్లి, దుబ్బాతండా, జమ్లం తదితర గ్రామాల్లో ఐకేపీ ద్వారా ఈ ధాన్యం కొనుగోలు సెంటర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ఉండేందుకే ప్రభుత్వం ఐకేపీ, సొసైటీల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తేమ శాతం 17కి ధాన్యాన్ని బాగా ఎండబెట్టి, తాలు, మట్టి లేకుండా శుభ్రం చేయాలన్నారు. తూకం వేసి, ధాన్యం వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన 24 గంటల్లోనే రైతు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని తహసీల్దార్ దత్తాత్రి, ఏపీఎం రాజేందర్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఏ గ్రేడ్ ధాన్యానికి మద్దతు ధర: రూ. 2,389సాధారణ రకం ధాన్యానికి మద్దతు ధర: రూ.2,369 ఉందని, సన్నరకం ధాన్యానికి రూ.500 అదనంగా బోనస్ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు హేమలత,ఆర్ఐ రవి,సీసీలు మధు,రాజయ్య, సిబ్బంది రాము,శాంత కుమారి,సుదర్శన్,రైతులు తదితరులు ఉన్నారు.

# "నాట్య గురువు మృణాళిని సన్మానించిన చిన్నారి శిష్యులు"





టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / ఆర్మూర్

సాంస్కృతిగా నాట్య రంగంలో ఓనమాలు నేర్పుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో చిన్నారులు ప్రదర్శనలు ఇచ్చేందుకు నాట్యరంగంలో శిక్షణ ఇస్తున్న ప్రముఖ నాట్య గురువు డాక్టర్ భాషెట్టి మృణాళిని ఆమె వద్ద శిక్షణ పొందుతున్న చిన్నారి శిష్యులు కృతజ్ఞత పూర్వకంగా ఘనంగా సన్మానించారు. ఇటీవల ఈ సంవత్సరం ఏప్రిల్ లో దుబాయ్ లో, అక్టోబర్ నెలలో మలేషియాలో అంతర్జాతీయ స్థాయిలో మంచి ప్రదర్శన కనబరిచిన పదిమంది చిన్నారులు వారు శిక్షణ పొందుతున్న నటరాజ నృత్యానికేతన్ గురువు డాక్టర్ బాశెట్టి మృణాళిని ని చిన్నారులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సింగిల్ పేరెంట్ గా తను స్వతహాగా ఎదుగుతూ చిన్నారులను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళు తున్నందుకు చిన్నారుల తల్లిదండ్రులు వారికి కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.

# రుణ పంపిణీ లక్ష్యాలను సాధించాలి

**జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి**

**గైర్హాజరైన బ్యాంకర్ల తీరుపై అసహనం వ్యక్తం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్




ఆయా రంగాలకు రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశం జరిగింది. ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి, వచ్చే సీజన్ లో రైతాంగానికి అందించాల్సిన పంట రుణాలు, రైస్ మిల్లర్లకు బ్యాంకు గ్యారంటీ తదితర అంశాలపై ఆయా బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్షించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు గురించి ఆరా తీశారు.

**మినిట్స్ బుక్ లో పొందుపరిచి నిబంధనలకు అనుగుణంగా**

**చర్యలు తీసుకోవాలి.. లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ కు కలెక్టర్ ఆదేశం**

ఈ సమావేశానికి పలువురు బ్యాంకర్లు గైర్హాజరు కావడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. కీలక సమావేశానికి బ్యాంకర్లు రానప్పుడు, సమావేశం నిర్వహించి ప్రయోజనం ఏమిటని సంబంధిత అధికారులను నిలదీశారు. గైర్హాజర్ అయిన బ్యాంకర్ల గురించి మినిట్స్ బుక్ లో పొందుపరిచి నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ ను ఆదేశించారు. ఇకపై జరిగే జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశాలకు అన్ని బ్యాంకులకు చెందిన ప్రతినిధులు తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలన్నారు. కాగా, నిజామాబాద్ జిల్లా వ్యవసాయాధారిత ప్రాంతమైనందున పంట రుణాల లక్ష్యాన్ని అధిగమించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలని అన్నారు. పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని అన్నారు. క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ, వంద శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలన్నారు.

**అర్హులైన రైస్ మిల్లర్లకు వెంటవెంటనే**

**బ్యాంకు గ్యారంటీలను మంజూరు చేయాలి**

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు గాను అర్హత కలిగిన రైస్ మిల్లర్లకు వెంటవెంటనే బ్యాంకు గ్యారంటీలను మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. కొత్త రైస్ మిల్లర్లకు కూడా ప్రాపర్టీ మార్ట్ గేజ్ చేసుకుని బ్యాంక్ గ్యారంటీ అందించాలని అన్నారు. రైతు ప్రయోజనాలతో ముడిపడి ఉన్న అంశం అయినందున మిల్లర్లకు బ్యాంకు గ్యారంటీ విషయంలో బ్యాంకర్లు చొరవ చుపాలన్నారు. వ్యవసాయ శాఖతో పాటు డీ.ఆర్.డీ.ఏ, మెప్మా, పశు సంవర్ధక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర శాఖలతో సమన్వయము చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్దిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలని హితవు పలికారు. పీ.ఎం స్వనిధి కింద అర్హులైన వారికి రుణాలు అందించాలని, స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ సునీల్, డీఆర్డీఓ సాయాగౌడ్, నాబార్డు డీడీఎం ప్రవీణ్ కుమార్, ఆర్బీఐ ఎల్.డీ.ఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను,అభివృద్ధిని మర్చిపోయారు

**సోషల్ మీడియాలో ప్రశ్నిస్తే బెదిరింపులు, కేసులు నమోదు**

**భారత రాష్ట్ర సమితి పార్టీ కామారెడ్డి జిల్లా నాయకుడు నల్లవెల్లి కపిల్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / కామారెడ్డి



కామారెడ్డి జిల్లా లోని ఎల్లారెడ్డి నియోజక వర్గంలో రోజు రోజుకు పెరుగుతున్న కాంగ్రెస్ పార్టీ అరాచకాలు పెరిగిపోతున్నాయని, అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా స్థానిక ఎమ్మెల్యే మాత్రం ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తూ సోషల్ మీడియాలో ప్రశ్నిస్తే కేసులు పెట్టే పనిలో బిసిగా ఉన్నారని భారత రాష్ట్ర సమితి పార్టీ కామారెడ్డి జిల్లా నాయకుడు నల్లవెల్లి కపిల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వయంగా సీఎం వస్తే కూడా ఒక్క బ్రిడ్జి రిపేర్ చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం లేదని, ఇచ్చిన హామీలు అమలు మీద శ్రద్ధ లేదు, చెడిపోయిన రోడ్లకు మరమ్మతులు చేయాలని లేదు, పంటలు నష్టం పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని లేదు, తెగిన చెరువులకు మరమ్మత్తులు చేయాలని లేదు, ఇచ్చిన హామీలు నెరవేర్చలని లేదు, కానీ చిన్న కార్యకర్తలు సోషల్ మీడియాలో ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. అయినా సరే టిఆర్ఎస్ సైనికులు మాత్రం ఎవ్వరికీ భయపడకుండా పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేసి పోలీసులకు అధికార పార్టీ నాయకులకు గట్టి కౌంటర్ ఇవ్వడం జరిగిందన్నారు. జై తెలంగాణ.. జై కెసిఆర్... జై కేటీఆర్... జై హరీష్ అన్న... జై ప్రశాంత్ అన్న... జై సురేందర్ అన్న.అంటూ నినాదాలు చేశారు.

# అమ్రాద్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల అమ్రాద్ ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం ఆధ్వ ర్యంలో ఖరీఫ్ సీజ న్‌కు సంబంధించి వరి ధాన్యం కొను గోలు కేంద్రం బుధ వారం సొసైటీ ఛైర్మెన్ శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాల ప్రకారం విక్రయించి మద్దతు ధరను పొందాలని కోరారు. జిల్లా కలెక్టర్, సూచనల మేరకు రైతులు తమ ధాన్యాన్ని 17శాతం కంటే తక్కువ తేమ శాతం ఉండే విధంగా తూర్పారపెట్టి శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం, ఏ-గ్రేడ్ ధాన్యానికి రూ.2,389 రూపాయలు,అలాగే బి-గ్రేడ్ ధాన్యానికి రూ.2,369 రూపాయలు లభిస్తుందని ఆయన తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతులు,సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలకు 69 దరఖాస్తులు

**జిల్లా ఎక్సైజ్ సూపరింటేడెంట్ కే. మల్లారెడ్డి వెల్లడి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నూతన మద్యం దుకాణాల కోసం నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 69 దరఖాస్తులు వచ్చాయని జిల్లా ఎక్సైజ్ సూపరింటేడెంట్ కే.మల్లారెడ్డి వెల్లడించారు. మద్యం షాప్ ల దారాఖాస్తుల ప్రక్రియ 2025 - 27 సంవత్సరానికి మద్యం దుకాణాలకు ఈనెల 8తో మొత్తం (69) దరఖాస్తులు నమోదయ్యాయన్నారు. ఇందులో భాగంగా నిజామాబాద్ స్టేషన్ ఫరిదిలో మొత్తం 36 వైన్ షాప్ లకు గాను 25 దరఖాస్తులు వచ్చాయన్నారు. బోధన్ స్టేషన్ పరిధిలో మొత్తం18 వైన్ షాప్ లకు 12 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఆర్మూర్ స్టేషన్ పరిధిలో మొత్తం 25 వైన్ షాప్ లకు 16 దరఖాస్తులు వచ్చాయన్నారు. భీంగల్ స్టేషన్ పరిధిలో మొత్తం 12 వైన్ షాప్ లకు గాను 9 దరఖాస్తులు వచ్చాయన్నారు. మోర్తాడ్ స్టేషన్ పరిధిలో మొత్తం 11 వైన్ షాప్ లకు గాను 7 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇప్పటివరకు నిజామాబాద్ జిల్లాలో 102 వైన్ షాప్ లకు గాను 69 దరఖాస్తులు నమోదయినట్లు ఆయన వెల్లడించారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# "రైల్వే బ్రిడ్జ్ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది"

**కేంద్రం రూ.93 కోట్లు విడుదల చేసి ప్రారంభించింది**

**రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.10 కోట్లు ఇవ్వకుండా పనులు నిలిపివేయడం అశ్రద్ధ స్పష్టం**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు వెంటనే రాజీనామా చేయాలి**

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ ముఖ ద్వారమైన మాధవ నగర్ రైల్వే బ్రిడ్జ్ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి ఆరోపించారు. నిజామాబాదు నగరంలోని మాధవనగర్ రైల్వే బ్రిడ్జ్ వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ ఇందూరు జిల్లాకు ముఖద్వారం అయిన ఈ రైల్వే బ్రిడ్జ్ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, కేంద్రం ఇప్పటికే 93 కోట్ల రూపాయలు విడుదల చేసి అభివృద్ధి పథకాలు ప్రారంభించింది కానీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం 10 కోట్లు ఇవ్వకుండా పనులు నిలిపివేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ అశ్రద్ధను స్పష్టంగా చూపిస్తోందన్నారు.రేవంత్ రెడ్డి గారూ, మీ ప్రభుత్వం ఇందూరు ప్రజలకు ఇచ్చిన హామీలు ఎక్కడ..? నిధులు అడగకుండానే నిధులు ఇచ్చింది కేంద్రం కానీ పనులు ఆపింది రాష్ట్రం, ఇది ప్రజలతో చేసిన పెద్ద మోసం అని ఆయన తీవ్రంగా ఆరోపణలు చేశారు.మీరు పెద్ద పెద్ద సభల్లో ప్రజల ప్రభుత్వం అంటారు కానీ నిజామాబాద్ ప్రజల రోడ్డుపై ప్రయాణం సైతం నరకయాతనగా మారిందన్నారు. మా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి కల్లు బట్టీలు, ఇటుక బట్టీల వసూళ్ల మీద ఉన్న శ్రద్ధ ఉంది కానీ ప్రజల కష్టాలపై లేదని ఆయన ఆరోపించారు. ప్రజలు ఇబ్బంది పడుతుంటే ప్రశ్నించకుండా ఉంటున్న భూపతిరెడ్డికి రాబోయే రోజుల్లో బుద్ధి చేప్తారన్నారు. ఇక జిల్లాకు మంత్రి కానీ మంత్రి సుదర్శన్ రెడ్డి ఈ రహదారి మీద మీరు ఒక్కసారి వెళ్లారా..? వెళ్లి ప్రజల బాధ తెలుసుకోండి. అభివృద్ధి పట్ల మీ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం అసహ్యం కలిగిస్తోందన్నారు. జిల్లా మీద పెత్తనం చెలయిస్తున్నావు కదా ఈ రోడ్లు కనిపిస్తలేవా... ఇంకా ఎంత మంది ఇక్కడ పడి ఆసుపత్రుల పాలు కావాలి... లేటర్ ప్యాడ్ లేదు జిల్లా అభివృద్ధిని అడ్డుకుంటున్న సుదర్శన్ రెడ్డి పేరు చరిత్రలో గుర్తు ఉంటది, తెలంగాణను మళ్లీ అప్పుల బారిన పడేసి విమర్శలు చేయడం మీ పని కాదన్నారు. ఇందూరు అభివృద్ధి అడ్డుకోవడం ఆపండి.ప్రజలతో చేసిన హామీలు నెరవేర్చండి.లేదంటే జిల్లా ప్రజల తీర్పు చాలా కఠినంగా ఉంటుందని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ కక్షలతో కేంద్ర నిధులను అడ్డుకుంటూ అభివృద్ధిని ఆపేస్తోందన్నారు. బీజేపీ మాత్రం జిల్లా అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రతి రూపాయి ప్రజల కోసం వినియోగం కావాలని మేము పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. రోడ్డుపై గుంతలను దినేష్ పటేల్ కులాచారి స్వయంగా మొరంవేసి పూడ్చరు.ప్రజల సమస్యల కోసం ధైర్యంగా నిలబడేది బీజేపీ మాత్రమే అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్య దర్శిలు పోత నకర్ లక్ష్మి నారాయణ, నాగోల్ల లక్ష్మి నారాయణ, న్యాలం రాజు, రూరల్ అసెంబ్లీ కన్వీనర్ పద్మారెడ్డి, ప్రమోద్ కుమార్, రాష్ట్ర కౌన్సెల్ సభ్యులు ఓం సింగ్, ఉపాధ్యక్షుడు నక్క రాజేశ్వర్, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు సతీష్ రెడ్డి, కార్యదర్శి జ్యోతి,జగన్ రెడ్డి, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిపిపిసిసి ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తాని కలసిన

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు**

**పోతుల రాజేందర్...**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఇంటర్ నేషనల్ వైశ్య పేడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తాని వారి గృహములో మర్యాదపూర్వకంగా కలసిన సీనియర్ నాయకులు పోతుల రాజేందర్..

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ పడొద్దు..**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో పంతొమ్మిది లక్షల ఏనభై వేల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జి.రవి,గోపి,ఆంజనేయులు, నారాయణ,చిన్న,కన్న,ప్రవీణ్,రవీందర్ రెడ్డి,రాజు,కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు..

# వివేకానంద నగర్, పాపిరెడ్డి నగర్ డివిజన్‌లలో మోర్చాల అధ్యక్షుల నియామకం..

**పార్టీ విస్తరణలో మోర్చాల పాత్ర అత్యంత కీలకం.. రాజేశ్వర్ రావు**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గంలోనీ వివేకానంద నగర్ డివిజన్, కూకట్ పల్లీ పార్ట్ - 2 పాపిరెడ్డి నగర్ డివిజన్ లలో డివిజన్ అధ్యక్షులు వంశీ రెడ్డి, బాలు యాదవుల అధ్యక్షతన డివిజన్ లోని మోర్చాల అధ్యక్షులను నియమించిన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావుని వారి కార్యాలయంలో మోర్చాల, నూతన అధ్యక్షులు మర్యాదపూర్వకం గా కలిశారు, అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు నూతనంగా బాధ్యతలు స్వీకరించినటువంటి మోర్చాల అధ్యక్షులను, కమిటీ సభ్యులను అభినందించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ "పార్టీ విస్తరణలో మోర్చాల పాత్ర అత్యంత కీలకమని. ప్రతి డివిజన్ స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలి. బిజెపి సిద్ధాంతాలను ప్రజలకు చేరవేసే బాధ్యత మనందరిదనీ. ప్రతి మోర్చా సభ్యుడు సమాజ సేవను ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తే తప్పక పార్టీ మరింత బలపడుతుంది" అని అన్నారు. అలాగే పార్టీకి శక్తినిచ్చే యువత, మహిళలు, బూత్ స్థాయి కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రజల మధ్య బిజెపి ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వంశీ రెడ్డి, బాలు యాదవ్,బిజెపి సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి, రాజిరెడ్డి,అక్కినపల్లి సాయి , నర్సింగ్, గోపాల్ రావు, మోర్చాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, కార్యకర్తల, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా పాలన పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

**మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులు మంచి రెడ్డి కిషన్ రెడ్డి..**



(ఇబ్రహీంపట్నం అక్టోబర్ 08టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి)

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని యాచారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి బి ఆర్ ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి), మార్నింగ్ వాక్ ద్వారా ప్రజలతో మమేకమయ్యారు. ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డు లను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఉన్న బాకీని విడమర్చి మహిళలకు, రైతులకు, యువతకు ఎంత బాకీ పడిందో తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజా పాలన పేరు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని, ముఖ్యంగా మహిళలు మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ మాజీ చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి, మాజీ జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ, మండల ప్రధాన కార్యదర్శి పాచ్చ భాష,రాజు నాయక్,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం- ఓటు చోరీని అడ్డుకుందాం

**నియోజకవర్గం నుంచి లక్ష మందితో సంతకాల సేకరణ చేయాలి..**

**టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ఓటు చోర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని టిపిసి ఉపాధ్యక్షులు జహీరాబాద్ పార్లమెంటు ఇంచార్జి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పిలుపునిచ్చారు. ఏ ఐ సి సి అగ్రనాయకత్వం ఇచ్చిన ఓట్ చోర్ కార్యక్రమం పై తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కల్పించే ఉద్దేశంతో బుధవారం మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జి లతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు బ్లాక్ అధ్యక్షులు , డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్టీ బాగుంటేనే ప్రభుత్వం బాగుంటుందని తద్వారా సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతాయి అన్నారు. పార్టీ పెద్ద ఎత్తున తీసుకున్న ఓటు చోర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి నియోజకవర్గం నుంచి లక్ష మందితో సంతకాల సేకరణ చేయాలని నిర్ణయించినట్టు పేర్కొన్నారు.ఇందుకు నాయకులు కార్యకర్తలు గట్టిగా కృషి చేసి మన మీద అధిష్టానం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు...

# సునీతా గోపీనాథ్‌ని గెలిపించాలని కోరుతూ ప్రచారం షురూ చేసిన బిఆర్ఎస్..

**ఇంటింటికి తిరిగి "కాంగ్రెస్ బాకీ కార్డులు" పంపిణీ..**

**మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ఎర్రగడ్డ డివిజన్‌లోని ఓల్డ్ సుల్తాన్ నగర్, ఆనంద్ నగర్, శాస్త్రి నగర్ లలో జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని మాగంటి సునీతా గోపీనాథ్ ని గెలిపించాలని కోరుతూ మల్కాజిగిరి పార్లమెంటు ఇంచార్జీ రాగిడి లక్ష్మారెడ్డి , మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి "కాంగ్రెస్ బాకీ కార్డులు" పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ప్రజలను ఆకర్షించడానికి ఆరు గ్యారెంటీల పేరుతో మోసపూరిత హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి, ఈ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ ని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ, బూత్ స్థాయి కార్యకర్తలు, బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా రవి..

**కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు..**

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ ఇండస్ట్రీ ఏరియాలో" నాసెన్స్ ల్యాబ్ కంపెనీ" లో మీనాక్షి కాంట్రాక్టర్ సర్వీస్ కాంట్రాక్ట్ లో రాజ్ కుమార్, నవీన్,గత కొన్ని సంవత్సరాల నుంచి నాసెన్స్ ల్యాబ్ కంపెనీ లో పనిచేసేవారు,కొన్ని అనివార్య కారణాలవల్ల పనిచేస్తున్న రాజ్ కుమార్,నవీన్,కంపెనీ ల్యాబ్ నుంచి మానేయడం జరిగింది.ఇద్దరు కార్మికులకి, ఒక్కనెల వేతనం,మొత్తం 18000/-వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలు మార్లు మీనాక్షి సర్వీస్ కాంట్రాక్ట్ ర్ ఎన్నిసార్లు అడిగినా ఈ కార్మికుల పట్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా పట్టించుకోవడం లేదు అని తెలుసుకొని, అడిగి అడిగి విసుగు చెందిన కార్మికులకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "నాసెన్స్ ల్యాబ్ కంపెనీ"కాంట్రాక్టర్ వద్దకు బయలుదేరి పలుమార్లు చర్చించి కార్మికులు,రాజ్ కుమార్, నవీన్,కి రావలసిన ఒక నెల వేత్తనం18000/-రూపాయలు ఇప్పించడం జరిగింది...కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు...



TIMES OF VARTHA (09-10-2025)_times of varha main (13-2).qxd 10/9/2025 6:17 AM Page 5

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## పట్నం ప్రాంత రైతు బిడ్డ డీజీపీగా నియమితులు కావడం సంతోషకరం..

**టీపీసీసీ రాష్ట్ర నాయకులు కొత్త కుర్మ శివకుమార్..**




ఇబ్రహీంపట్నం అక్టోబర్ 08టైమ్ ఆఫ్ ప్రతినిధి )

తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా నియమితులైన బి.శివధర్ రెడ్డిని డీజీపీ కార్యాలయంలో. మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి రాష్ట్ర నాయకులు(ఖమ్మం జిల్లా ఇంచార్జ్ ) శ్రీ కొత్త కుర్మ శివకుమార్ ఈ సందర్భంగా కొత్త కుర్మ శివకుమార్ మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రాంతం చిన్న పల్లెటూరి నుంచి ఇంత ఉన్నత స్థాయికి శివ ధర్ రెడ్డి ఎదగడాన్ని ప్రాంత నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని రాబోయే తరాలు కష్టంతో కాకుండ ఇష్టంతో చదివి మంచి పోలీస్ అధికారులుగా, రాజకీయ నాయకులుగా, డాక్టర్ గా మరెన్నో కొలువులు సంపాదించి మంచి స్థానంలో ఉండాలని అన్నారు.

## అతి తక్కువ ప్రీమియంతో ఆరోగ్య అడ్వాన్స్డ్ పాలసీ

**నాగులవంచ శాఖ మేనేజర్ నాగ సురేష్ కుమార్.**



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

అతి తక్కువ ప్రీమియంతో ఆరోగ్య అడ్వాన్స్పాలసీ ఆరోగ్య బీమాకేవలం తెలంగాణ బ్యాంకు ఖాతాదారులకు మాత్రమే అతి తక్కువ ప్రీమియంతో అందజేయ బడుతుంది అని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నాగులవంచ శాఖ మేనేజర్ నాగ సురేష్ కుమార్, తెలిపారు. కుటుంబంలో భర్త, భార్య మరియుఇద్దరు పిల్లలు వరకు ఈ పాలసీలో కవర్ చేయ బడుతుంది.ఫ్లాట్ ప్రీమియంతో కూడిన ఏకైక ఆరోగ్య బీమా ఆరోగ్య అడ్వాన్స్ పాలసీ. బీమా చేయబడిన మొత్తం5,00,000-20,00,000ఉంటుంది.ఖర్చు 3000 నుండి 7500 వరకు తిరిగి చెల్లించ బడుతుంది.వయస్సు18-55సంవత్సరాలు (పిల్లల వయస్సు 3 నెలలు అంతకంటేఎక్కువ).55 సంవత్సరాల వయస్సు వరకువైద్యం తనిఖీ లేకుండా పాలసీ ఇవ్వబడును. ఇప్పటికే ఉన్న వ్యాధి 2 సంవత్సరాల తర్వాత వర్తిస్తుంది.60 రోజుల ముందు ఆసుపత్రి ఖర్చులు మరియు 90 రోజుల తరువాత ఆసుపత్రి ఖర్చులు కవర్, చేయ బడుతుంది.కుటుంబం యజమాని యొక్క వయసునీ బట్టిప్రీమియం నిర్ణయించ బడుతుంది. పాలసీ యొక్క ప్రారంభం మొదటి 30 రోజుల తర్వాత వర్తిస్తుంది. ప్రమాదవశత్తు జరిగే చికిత్సలకు తక్షణమే చికిత్స లభ్యమవుతుంది అని తెలంగాణ గ్రామీణ బ్యాంక్, నాగులవంచ శాఖ మేనేజర్, నాగ సురేష్ కుమార్ తెలిపారు.

## నాగేశ్వరరావు గౌడకు నివాళులర్పించిన రాష్ట్ర గౌడ యువజన సంఘం అధ్యక్షులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని:



చింతకాని మండలంలోని నాగిలిగొండ గ్రామానికి చెందిన పంది నాగేశ్వరరావు గౌడ్ మరణించడంతో, ఆయన పార్థివదేహానికి తెలంగాణ రాష్ట్ర గౌడ యువజన సంఘం అధ్యక్షులు పంది రాజు గౌడ్ పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, దుఃఖాన్ని వ్యక్తం చేశారు. గ్రామ పెద్దలు, సంఘ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ఉట్నూర్ నూతన ఎటిడబ్ల్యో సదానందుకు ఘన సత్కారం

టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్జిల్లా ప్రతినిధి

ఉట్నూర్ నూతన ఎటిడబ్ల్యో (ETWO)గా బాధ్యతలు స్వీకరించిన సదానందును బుధవారం స్థానిక హెచ్‌డబ్ల్యూలు, హెచ్ఎంలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలదండలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు బాధ్యతలు నిర్వర్తించిన ఎటిడబ్ల్యోకు అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన సదానందు, శాఖ అభివృద్ధికి, సిబ్బంది సమన్వయానికి కృషి చేస్తానని తెలిపారు.



## సిపిఎం సీనియర్ నాయకుడు మృతి



**పలువురు నివాళులు**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గుడిపూడి వెంకటేశ్వరరావు తండ్రి గుడిపూడి నాగేశ్వరరావు మంగళవారం రాత్రి పదిన్నర గంటల సమయంలో తుది శ్వాస విడిచారు గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతూన్న నాగేశ్వరరావు మంగళవారం పదిన్నర గంటల సమయంలో తీవ్ర అస్వస్థతకు గురై శ్వాస తీసుకోలేక పోవడంతో మృతి చెందడం జరిగిందని కుటుంబీకులు తెలిపారు నాగేశ్వరరావు మృతదేహానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు దొండపాటి నాగేశ్వరరావు ఎర్రజెండా కప్పి ప్రగడ సంతాపం వ్యక్తం చేశారు నివాళులర్పించిన వారిలో సిపిఎం రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మధుర డివిజన్ మహిళ కార్యదర్శి జొన్నల గడ్డ సునీత రఘునాధపాలెం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు ఆ పార్టీ మండల కార్యదర్శి కీలారు సురేష్ సీనియర్ నాయకులు ఉమ్మినేని కోటయ్య మహిళా ఐద్వా నాయకురాలు మాదినేని లక్ష్మి,మాజీ జెడ్పిటిసి సభ్యులు కొమ్ము శ్రీనివాస రావు కెవిపిఎస్ మండల అధ్యక్షులు గార్లపాటి రమేష్, మాజీ సర్పంచులు కొండ నాగేశ్వరరావు, ఎడ్లపల్లి రామారావు, కొమ్మినేని బాబు తొండపు వేణు కాంగ్రెస్ నాయకులు జవ్వాజి సురేష్ , నల్లమోతు సత్యనారాయణ ,తాత మురళి ఆయా గ్రామాల పెద్ద ఎత్తున వివిధ పార్టీల శ్రేణులు కార్యకర్తలు తదితరులు నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు

## నాగులవంచ రైల్వే స్టేషన్‌కు లైటింగ్ ఏర్పాటు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ రైల్వే స్టేషన్ కు రైల్వే అధికారులు ప్లాట్ ఫారాలపై లైటింగ్ ఏర్పాటు చేసినారు. గత కొన్ని సంవత్సరాలుగా లైటింగ్ ఏర్పాట్లు లేకపోవడం వలన రాత్రి వేళలో దిగిన ప్రయాణికులకు రైల్వే స్టేషన్‌లో ఇబ్బందులు జరుగుతున్నవి. దీన్ని గమనించిన రైల్లు అధికారులు రెండు ప్లాట్ఫారాలకి లైటింగ్ ఏర్పాటు చేసినారు. స్టేషన్ కి లైటింగ్ ఏర్పాటు చేయటం పట్లనాగులవంచ రైల్వే కాలనీ, నాగులవంచ, పాతర్లపాడు, రామాపురం,సీతంపేట తిరుమలాపురం ,చిన్న మండవ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

మార్చి 2024 నుండి రిటైర్మెంట్ అయినటువంటి ఉపాధ్యాయ, ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లారిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఖమ్మం ప్రెస్ క్లబ్ కార్యాలయంలోవిలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎస్ జై రామ్, ప్రధాన కార్యదర్శి భారతిమాట్లాడుతూ గత2 0 నెలల నుండి 12వేల మంది రాష్ట్ర వ్యాప్తంగా రిటైర్మెంట్ అయ్యారని, వారికి వెంటనే ఇవ్వవలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ 20 నెలల అయినప్పటికీ నేటికీ అందలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్ వస్తాయి అనే ఉద్దేశంతోపిల్లల పెండ్లి కోసం ,ఇంటి నిర్మాణాల కోసం ఇతరత్రా అనేక విధాలుగా వేరేచోట అప్పులు తెచ్చి ఇబ్బంది పడి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక చాలామంది ఆర్థిక బాధలతో చనిపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రిటైర్డ్ బెనిఫిట్స్ కమిటేషన్ , గ్రాటివిటీ, జిపిఎఫ్, ఈ ఎల్ ఎన్కాష్మెంట్ ,పిఆర్సి ఏరియాస్ మొదలగున్నవి రిటైర్మెంట్ అయిన మరుసటి నెల వెంటనే ఇస్తారని ,కానీ నేటికీ అవి పెన్షనర్లు ఖాతాలో జమకాలేదనివారువివరించారు .ఇప్పటికైనారాష్ట్ర ప్రభుత్వం నెలకు 700 కోట్లు పెండింగ్ బిల్లులు కోసం విడుదల చేస్తామని చెబుతుందని ,వాటిలో సగభాగం 300 కోట్ల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద తక్షణమే విడుదల చేసి ఏకకాలంలో రిటైర్మెంట్ బెనిఫిట్ అందే విధంగా కృషి చేయాలని వారు రాష్ట్ర



ముఖ్య మంత్రి కి, ఆర్థిక మంత్రికి, రాష్ట్ర మంత్రులకి విజ్ఞప్తి చేసినారు.ఇప్పటికే కొన్ని జిల్లాలలో జిల్లా కలెక్టర్లకు వినత పత్రం సమర్పించామని, భవిష్యత్తులో ప్రభుత్వం స్పందించకపోతే ఇందిరా పార్క్ వద్ద నిరసన తెలుపుతామని వారు హెచ్చరించారు . కార్యక్రమంలో ఎం రామారావు, అంబటి శాంతయ్య, ఎస్సత్యనారాయణ ,డి లక్ష్మయ్య, సాగర్, పీవీ నాగేందర్ , ముత్యం, రామకోటేశ్వరరావు, మహేందర్, భద్రయ్య ,శ్రీనివాస్, ఆచార్యులు ,గోవిందరావు, రామచంద్ర రావు ,కృష్ణారావు, సుధాకర్ ,లక్ష్మీనారాయణ, కిషన్ రావు ,కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు సిజెఐపై దాడిని తీవ్రంగా ఖండించిన అంబేద్కర్ సంఘం నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడలో సమావేశమైన ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ సనాతన ధర్మం పేరుతో కొంతమంది మతోన్మాదులు రెచ్చిపోతున్నారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన వ్యక్తులు ఉన్నత హోదాల్లో ఉంటే వారిని సహించలేక ఈ తరహా దూషణలకు, దాడులకు పాల్పడటం చాలా అవమానకరమని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలను ప్రోత్సహించే వాతావరణం ఏర్పడడం దేశ ప్రజాస్వామ్య విలువలకు ముప్పుగా మారుతుందని, సుప్రీంకోర్టు సిజెఐపై దాడికి పాల్పడిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేసి సుమోటో కేసు నమోదు చేయాలని, అతనిపై రౌడీ షీట్ తెరవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బంగారు మైసయ్య, బాన్సువాడ డివిజన్ అధ్యక్షుడు దేశాయిపేట్ బిచ్కుంద ప్రశాంత్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఏజాజ్, బాన్సువాడ ఏఎంసీ మాజీ చైర్మన్ నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు గైని రవి, మాల మహానాడు నాయకులు మల్లూరు సాయిలు, రెడ్డి లక్ష్మీ శ్రీనివాస్‌లిలి, మాజీ సర్పంచులు కొత్తబాద్ సాయిలు, తడ్కోల్ రాజు, అంబేద్కర్ సంఘం నాయకులు న్యాలకంటి గంగాధర్, దొనకంటి వినోద్, నక్క విజయ్ కుమార్, బేగరి డాక్టర్ సాయిలు, పరిమళ సాయిలు, వాగుమారే మారుతి (ఆర్టీసీ), పోతరాజు సాయిలు, మామిడి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొట్టకూటి కోసం కూలీకి వెళ్ళి మృత్యు ఒడికి

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



మేడ్చల్ ప్రాంతానికి కూలీ పనులకు వెళ్ళి గుర్తు తెలియని వాహనం ఢీ కొనడం తో తీవ్ర గాయాలతో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఘటనతో నిజాంపేట గ్రామంలో విషాద శాల అలుముకున్నాయి. గ్రామానికి చెందిన కొమ్మాట మోద్దు ఎల్లం (25) హైదరాబాదులోని మేడ్చల్ లో కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే పనికి వెళ్తుండగా బుధవారం ఉదయం గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. తీవ్ర గాయాలతో ఘటన స్థలంలోనే మృతి చెందాడు. ఈ ఘటనపై మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసి, నిజాంపేట పోలీసులకు సమాచారం అందించారు.

## భారీ వర్షాలకు కుంగిన బ్రిడ్జిలను, తెగిన రోడ్ల పరిశీలన

**నిజాంపేటలో కేంద్ర బృందం పర్యటన**



టైమ్స్ అఫ్ వార్త -మెదక్ జిల్లా ప్రతినిధి

గత నెలలో కురిసిన భారీ వర్షాలకు నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ నందిగామ గ్రామాలలో వరదల కారణంగా జరిగిన నష్టాన్ని కేంద్ర బృందం బుధవారం రోజున సందర్శించి పరిశీలించారు. మొదటగా నందిగామ గ్రామ శివారులో నేషనల్ రోడ్డు 765 డీజీ కృంగిన బ్రిడ్జి, పరిశీలించారు. అనంతరం నిజాంపేట మల్కా చెరువు మత్తడి క్రింది భాగంలో నస్కల్ రోడ్డులో తెగిన బ్రిడ్జిలను కొట్టుకుపోయిన రోడ్డును పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా కలిగిన నష్టాల అంచనా వేయడం జరుగుతుందన్నారు. వారితోపాటు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,ఆర్డీవో రమాదేవి, మండల తాహసిల్దార్ శ్రీనివాస్, సీఐ వెంకటరాజా గౌడ్ , ఎస్సై రాజేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇమాద్ తో పాటు కేంద్ర బృందం సభ్యులు పాల్గొన్నారు.

## దామన్నకు ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ జిల్లా సేవాదళ్



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశానుసారం, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ఆలేటి మాణిక్యం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దరూరి యోగానంద చార్యులు ఆదేశానుసారం దివంగత నేత మాజీ మంత్రి టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగతుర్తి సూర్యపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి పరమపదించినందున సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ కమిటీ తరఫున మన యువ నాయకులు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని తుంగతుర్తి లోని వారి నివాసంలో పరామర్శించినటువంటి కార్యక్రమానికి హాజరవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జాజిరెడ్డిగూడెం మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొర్ర గిరిబాబు, కార్యనిర్వాహక అధ్యక్షులు బోళ్ళ నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి కార్తీక్, జిల్లాలోని అన్ని మండలాల సేవాదళ్ కమిటీ అధ్యక్షులు, కార్యనిర్వాక అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, పాల్గొని దామన్నకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అంతా సిద్ధం

## కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్




రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మొదటి విడత జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణ కోసం నోటిఫికేషన్ జారీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి వెల్లడించారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, ఎన్నికల అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మొదటి విడత జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల ప్రక్రియ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో కలిసి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాకు సంబంధించి మొదటి విడతగా ఈ నెల 9న నిజామాబాద్, బోధన్ రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 18 జడ్పిటిసిలు, 177 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇందుకు సంబంధించి ఆర్.ఓలు, ఏఆర్ఓలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని, ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి బృందాలను నియమించడం జరిగిందని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలకు సంబంధించిన రిపోర్టులను ఎప్పటికప్పుడు పంపించడం జరుగుతుందని తెలిపారు. తొలి విడతలో బోధన్, చందూర్, కోటగిరి, మోస్రా, పోతంగల్, రెంజల్, రుద్రూర్, సాలూర, వర్ని, ఎడపల్లి, ధర్పల్లి, డిచ్పల్లి, ఇందల్వాయి, మాక్లూర్, మోపాల్, నవీపేట్, నిజామాబాద్, సిరికొండ జెడ్పీటీసీ స్థానాలతో పాటు, పై మండలాల పరిధి లోని 177 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

### ఆర్.ఓలు, ఎంపీడీఓ లతో టెలీ కాన్ఫరెన్స్

కాగా, వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి రిటర్నింగ్ అధికారులు, ఎం.పీ.డీ.ఓలతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ తొలి విడత ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ ఎన్నికల ప్రక్రియను జరపాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అన్ని మండలాల్లో ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ బృందాలను ఏర్పాటు చేసుకుని ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. పోస్టర్లు, బ్యానర్లు, గోడలపై రాతలను తొలగింపజేయాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో నిబంధనలను పాటించాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ఫారములు, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. సి.సి. కెమెరాలు, గోడ గడియారాలు, ఓటర్ల జాబితా నిర్వహణ సక్రమంగా ఉండాలని, నామినేషన్ల సమయంలో వీడియోగ్రఫీ ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ సమయంలో అభ్యర్థులు సమర్పించవలసిన అఫిడవిట్లు, ధ్రువపత్రాలు, ఇతర ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఈ నెల 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుంచి 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మొదటి విడత ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, 12వ తేదీన నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటు అయిన నామినేషన్లకు సంబంధించిన అభ్యర్థుల జాబితా ప్రకటన,13వ తేదీన అప్పీళ్ళ స్వీకరణ, 14వ తేదీన అప్పీళ్ళ పరిష్కారం, 15వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ, 3 గంటల తరువాత పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా ప్రచురణ, 23వ తేదీన పోలింగ్, నవంబర్ 11వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ సందీప్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు ఏఎస్ఐలకు ఎస్సై లుగా ప్రమోషన్

## అభినందించిన పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్







తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశానుసారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఏఎస్ఐ నుంచి ఎస్ఐపీలుగా ఇద్దరు ప్రమోషన్ పొంది నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్యను మర్యాదపూర్వకంగా కలిశారు. గత కొంతకాలంగా ప్రమోషన్ కోసం ఎదురు చూస్తున్న ఏ ఎస్ ఐ లకు సైకిల్ లుగా ప్రమోషన్ రావడంతో సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రమోషన్ పొందిన ఎస్ఐపీలను పోలీస్ కమిషనర్ శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. పదోన్నతి పొందిన వారిలో బి. ఈశ్వర్ నిజామాబాద్ టౌన్ 3 పీఎస్ నుంచి ఆదిలాబాద్ కు ఎస్సైగా, కె. గంగా ప్రసాద్ రెంజల్ పీఎస్ నుంచి అదిలాబాద్ జిల్లాకు ఎస్సైగా పదోన్నతి పొందారు.

# తూప్రాన్ పట్టణ పరిధిలో.. బాంబ్ స్క్వాడ్, నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌లతో విస్తృత తనిఖీలు





టైమ్స్ అఫ్ వార్త -మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు చేపట్టబడ్డాయి. ఈ తనిఖీల్లో ముఖ్యంగా బస్ స్టేషన్, దాబాలు, హోటళ్లు, పాన్ షాపులు మరియు ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో అంటి సబోటేజ్ చెక్స్ మరియు నారకోటిక్ చెక్స్ నిర్వహించబడ్డాయి.తనిఖీలలో బాంబ్ స్క్వాడ్ మరియు నార్కోటిక్ డాగ్ బృందాలు పాల్గొని ప్రతి మూలను పరిశీలించాయి. ప్రజల భద్రతను కాపాడటం, నేరాలను అరికట్టడం, అలాగే అక్రమ మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశ్యం.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ, ప్రజలు ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసులు 24 గంటలు ప్రజల భద్రత కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారని,ప్రజల సహకారం అత్యంత అవసరమని తెలిపారు. ఇలాంటి తనిఖీలు భవిష్యత్తులో కూడా నిరంతరంగా కొనసాగు తాయని, జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటారని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఎస్ఐ జ్యోతి , ఏఎస్ఐ శ్రీనివాస్ డాగ్ స్క్వాడ్ శ్రావణ్ బాంబ్ స్క్వాడ్ సిద్దిరాములు సిబ్బంది పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన తహసిల్దార్



టైమ్స్ అఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా నిజాంపేట మండలంలోని తిప్పనగుల్ల గ్రామంలో బుధవారం రోజున ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రం వద్దకు ధాన్యం తీసుకువచ్చే రైతులు నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2389, బి గ్రేడ్ ధాన్యానికి 2369 గా ప్రభుత్వం ధర నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్యామల, ఏపిఎం అశోక్, సీసీ రవీందర్, గుర్రాల, సి ఎ మమత, బెల్లం లావణ్య, బెల్లం నర్సింలు, గుర్రం రాములు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యం ఆరబెట్టకూడదు

## నిజాంపేట ఎస్సై రాజేష్




టైమ్స్ ఆఫ్ వార్త -మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా నిజాంపేట పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ గతంలో రోడ్డు పైన విత్తనాలు ధాన్యం ఎండబెట్టడం వలన ప్రమాదాలు సంభవించి ముగ్గురు చనిపోవడం జరిగింది. కొంత మంది కి తీవ్ర రక్త గాయాలు కావడం జరిగినది, అట్టి ప్రమాదంలో రోడ్డు పైన ధాన్యం ఎండబెట్టిన వారి పైన నిజాంపేట పోలీస్ స్టేషన్ యందు కేసులు నమోదు చేయడం జరిగినది. రోడ్డు పైన విత్తనాలు,ధాన్యం ఎండబెట్టడం వలన రోడ్డు రాకపోకలకు, ట్రాఫిక్ ఆటంకాలకు, జనహితానికి రహదారి ప్రమాదాలకు కారణమవుతుంది. కావున రోడ్డు పైన ధాన్యం ఎండేసిన రైతులు దయచేసి వెంటనే తీసివేసి సురక్షత ప్రదేశంలో ఎండబెట్టుకొని సహకరించగలరు, లేనిపక్షంలో వాటి మూలంగా ఏదైనా ప్రమాదం సంబవిస్తే రోడ్డుపై ధాన్యం ఎండేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును. ఎస్సై రాజేష్ తెలిపారు.

# అక్రమంగా విక్రయిస్తున్న మద్యం స్వాధీనం

## విక్రయిస్తున్న షాప్‌పై మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి




టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కళకల్ల గ్రామంలో ప్రభాకర్ గౌడ్ కిరాణా షాప్ లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్టు నమ్మదగిన సమాచారం మేరకు మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించారు.దాడి సమయంలో కిరాణా షాప్‌లో విక్రయిస్తున్న మొత్తం 120.150 లీటర్ల అక్రమ మద్యం ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన మద్యం మరియు నిందితుడిని మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ కు అప్పగించి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మాట్లాడుతూ ం జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అక్రమ మద్యం విక్రయాలు, రవాణా, నిల్వ చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని, ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని తెలిపారు.

# నేడు ఆర్ టి ఐ పై సబ్ కలెక్టర్ సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



సమాచార హక్కు చట్టంపై గురువారం బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు సబ్ కలెక్టర్ వికాస్ మహతో బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమాచార హక్కు చట్టం వార్షి కోత్సవాలలో భాగంగా మధ్యాహ్నం 3 గంటల నుంచి అన్ని ప్రభుత్వ శాఖల పిఐఓ లు, ఏపీఐ ఓ లతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 4(1)(బి ) దరఖాస్తుల సమాచారంతో రావాలని పిఐఓ ల ను సబ్ కలెక్టర్ ఆదేశించారు. ఈ చట్టం పట్ల అధికారుల బాధ్యత లపై అవగాహన కల్పించడానికి ఏర్పాట్లు చేశారు.

# 'న్యాయమూర్తిపై న్యాయవాది దాడి చేయడం దారుణం'

## గిరిరాజ్ కళాశాలలో సి.జే.ఐ దాడిపై నిరసన




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి. ఆర్. గవాయి పై జరిగిన దాడిపై బుధవారం నల్ల బ్యాడ్జి ధరించి నిజామాబాద్ గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. గవాయ్ పై కిశోర్ రాకేష్ అనే సీనియర్ న్యాయవాది దాడి జరపడం దారుణం అని, ఒక అత్యున్నత హోదాలో ఉన్న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడి అంటే ఈ దేశ రాజ్యాంగానికే మాయని మచ్చగా భావించవచ్చని అన్నారు. ఇలాంటి దాడులను దేశవ్యాప్తంగా, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని, ఇటువంటి చర్యలు పునరావృత్తం కాకుండా ఉండాలంటే పౌర సమాజం నిరసనల ద్వారా చైతన్యం చేయాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రంగరత్నం, పి.ఆర్వో దండు స్వామి, భరత్ రాజ్, రాజేష్, నహేదబేగం, రంజిత, వినయ్ కుమార్, రామస్వామి, రాహుల్, రామకృష్ణ, బాలామణి, వెంకటేష్ గౌడ్, ఏ.వో రామ్ కిషన్, సూపరింటెంట్ ఉదయభాస్కర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# "ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూ.చా తప్పకుండా పాటించాలి"

## స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్




రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అధికారులను ఆదేశించారు. ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని సూచించారు. బుధవారం పోలీస్ కార్యాలయం లోని కమండ్ కంట్రోల్ హాల్ లో పోలీస్ కమీషనర్ అధ్యక్షతన పోలీసు అధికారులతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలు, ఏర్పాట్లలో ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో తక్షణం ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని తెలిపారు. అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని, నవంబర్ 11 వరకు ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుందని వివరించారు. ఎలక్షన్ సెల్ ఏర్పాటు వెంటనే కమీషనరేట్ కేంద్రంలో ఎలక్షన్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని, దీనికి అనుభవజ్ఞులైన అధికారులను, సిబ్బందిని కేటాయించామని తెలిపారు. ఈ సెల్ కమీషనరేట్ వ్యాప్తంగా అధికారులకు సమన్వయకర్తగా వ్యవహరిస్తుందన్నారు. అదేవిధంగా అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు అతి త్వరలో అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర చెక్ పోస్టు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని, ఈ చెక్ పోస్టుల వద్ద ముమ్మర వాహన తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.బైండ్ ఓవర్... గత ఎన్నికల సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల నేరస్థులను, రౌడీ షీటర్లను ఆయా రెవెన్యూ అధికారుల ముందు బైండ్ ఓవర్ చేయాలని సూచించారు. నగదు పరిమితి... సరైన ఆధారాలు లేకుండా రూ.50,000ల కంటే ఎక్కువ నగదును వెంట తీసుకువెళ్లరాదని, ఈ నిబంధన ఉల్లంఘిస్తే ఆ మొత్తాన్ని సీజ్ చేయాలని సీపీ ఆదేశించారు. నామినేషన్ల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని పోలీస్ కమీషనర్ గారు సూచించారు. ఎన్నికల హ్యాండ్ బుక్‌లోని ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని, అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్‌కు కేటాయించే పోలీసు అధికారులకు అవసరమైతే శిక్షణ కూడా అందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వా రెడ్డి, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సిసిఆర్బిసిఐ సతీష్, ఎలక్షన్ సెల్ సీఐ వీరయ్య, జిల్లాలోని సి.ఐలు ఎస్.ఐ లు, ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (09-10-2025)_times of varha main (13-2).qxd 10/9/2025 6:17 AM Page 7



# నిరంతరం ప్రజల కోసం నిజాయితీగా పని చేస్తున్న సిపిఐ

- (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ( అశోకన్న) అభ్యర్థులను గెలిపించండి
- ప్రజల హక్కుల కోసం నాలుగు దశాబ్దాలుగా నిరంతర పోరాటం చేస్తున్న న్యూడెమోక్రసీ (అశోకన్న) పార్టీ




టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలలో నిజాయితీగా నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థులను గెలిపించాలని ఈరోజు జిల్లా కేంద్రమైన మహబూబాబాద్ లోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి, సనప పొమ్మయ్య, భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె మదార్ లు పాల్గొని మాట్లాడుతూ.రాష్ట్రంలో జరగబోతున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో మహబూ బాబాద్ జిల్లాలో 5 జడ్పిటిసిలకు, 15 ఎంపీటీసీలకు పార్టీ పోటీలో నిలుస్తుంది. గత 40 సంవత్సరాలకు పైగా ప్రజా సమస్యలపై ప్రజల హక్కుల కోసం సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేయడం జరిగింది. ఈ ఉద్యమాలలో అనేకమంది విప్లవకారులు తమ ప్రాణాలను త్యాగం చేశారు. వారి త్యాగాల ఫలితంగానే గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో 10 లక్షల ఎకరాలకు పైగా పోడు భూములను కొట్టించి ప్రజలకు పంచిపెట్టిన చరిత్ర పార్టీకి ఉందని వారు అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు అనేక సమస్యలు పరిష్కరించడం జరిగింది. నేడు ఎన్నికలు అంటే డబ్బు, మందు, తదితర ప్రలోభాలతో ప్రజలను పాలకవర్గ పార్టీలు మభ్యపెడుతూ అధికారంలోకి వస్తున్నాయి. పాలకవర్గ పార్టీలు ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన తర్వాత ప్రజలను విస్మరించి వారి స్వలాభాల కోసం వెంపర్లాడుతూ వ్యక్తిగత ప్రయోజనాల కోసం అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఆస్తులను కూడబెట్టుకుంటున్నారని అన్నారు. స్థానికంగా జరిగే జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలలో గతంలో పాలకవర్గ పార్టీలు గెలిచి గ్రామాలను అభివృద్ధికి దూరం చేయడం జరిగింది. నేడు కూడా జరిగే ఎన్నికలలో తిరిగి పాలకవర్గ పార్టీలు మాయ మాటలతో ప్రజల ముందుకు వస్తున్నారు. కావున పాలకవర్గ పార్టీలప్రజలు నమ్మకూడదని అన్నారు. గతంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఎన్నికలలో గెలిచి నిరంతరం ప్రజలతో ఉంటూ గ్రామాలలో చేసిన అభివృద్ధిని ప్రజలు చూశారు.నిజాయితీగా, నిస్వార్థంగా, నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం కోసం అభివృద్ధికి పాటుపడే సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీని ఆదరించి పార్టీ అభ్యర్థులను ఎన్నికలలో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ, ప్రజా సంఘాల జిల్లా, రాష్ట్ర నాయకులు కే భాస్కర్ రెడ్డి, బండపల్లి వెంకటేశ్వర్లు, ఆరేం కోటమ్మ, ఎస్ కవిత, హెచ్ యాకయ్య, ఇరుగు నాగన్న, కుంజ వసంత, చందా అరుణ, సట్ల యాకయ్య, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి దేవేందర్, పి వై ఎల్ జిల్లా నాయకులు సుమన్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ లంటే అంత చులకనా...

## మంత్రి పొన్నం మీకు ఇంత దురహంకారం ఎందుకు..

## మంత్రి లక్ష్మణ్ కుమార్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలి

## మంథని సామ్యేల్ మాదిగ....

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



తెలంగాణ లో బడుగు బలహీన వర్గాల కోటాలో మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ గారికి నిరంతరం సామాజిక న్యాయం కోసం పరితపిస్తూ పోరాడుతున్న మాదిగ జాతి పట్ల ఇంత చులకన భావం ఇంత దురహంకారం ఎందుకో తెలుపాలని లేదంటే బేషరతుగా మాదిగ జాతి కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం.బాబా సాహెబ్ అంబేద్కర్ కోరుకున్న సామాజిక న్యాయం, రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాలకు అందాలని కోరుకుంటూ పోరాడుతున్న మాదిగ జాతి లో పుట్టిన బిడ్డ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని దురహంకారంతో దూషిస్తూ మాట్లాడిన మంత్రి పొన్నంప్రభాకర్ఏవర్గప్రయోజనాల కోసమో చెప్పాలని లేదంటే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం.మీ వ్యక్తిగత ప్రయోజనాల ను దృష్టిలో పెట్టుకొని సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తున్న మాదిగ జాతి పట్ల మా జాతి మంత్రి పట్ల పొన్నం ప్రభాకర్ చేసిన వాక్యలు క్షమించరాని వని అవి అగ్రకుల దురహంకార పూరితమైనవని, ఇలాంటి ధోరణి ఉన్న వ్యక్తి బడుగు బలహీన వర్గాల ప్రతినిధి గా తెలంగాణ మంత్రివర్గం లో అనర్హుడని గుర్తు చేస్తున్నాం.ఈవిషయం లో మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే క్షమాపణ చెప్పాలని, లేకుంటే ఆయనను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని కామారెడ్డి జిల్లా ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ మం తాని సామేలు మాదిగ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బాన్సువాడలో స్కూటీలోంచి భారీ నగదు చోరీ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని బోర్లం క్యాంపునకు చెందిన రాజేశ్వరి అనే మహిళ బ్యాంకులో బంగారం కుదువపెట్టి తెచ్చిన రూ.లక్షన్నర నగదును దొంగలు కాజేశారు. స్కూటీ డిక్కీలో డబ్బులు పెట్టి, వసతిగృహంలో పనికి వెళ్లగా, తిరిగి వచ్చేసరికి డబ్బులు కనిపించలేదు. ఆందోళన చెందిన బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు కేసు నమోదు చేసి సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు.

# జిల్లాలో వర్షనష్టాలపై కేంద్ర బృందం పర్యటన

## బిక్కనూర్, కామారెడ్డి పలు ప్రాంతాల్లో పరిశీలన



టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్

కామారెడ్డి జిల్లాలో ఇటీవల అధిక వర్షాల వల్ల జరిగిన నష్టాలను అంచనా వేయడానికి కేంద్ర బృందం బుధవారం జిల్లా పర్యటన చేపట్టింది. హెూమ్ అఫైర్స్ జాయింట్ సెక్రటరీ పీకే రాయ్ నేతృత్వంలోని ఈ బృందంలో సెంట్రల్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ మహేష్ కుమార్, జలశక్తి మంత్రిత్వశాఖ అధికారి శ్రీనివాసు బైరి, ఇస్రోకు చెందిన ఎన్ఆర్సీసీ అధికారి శశి వర్ధన్ రెడ్డి ఉన్నారు. జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ బృందానికి స్వాగతం పలికారు. అనంతరం బృందం బిక్కనూర్ మండలంలోని దాస్నమ్మకుంట, అంతంపల్లిలిలి ప్రాంతాల్లో పంచాయతీ రహదారులు, పంట పొలాలు, బిబిపేట్ బ్రిడ్జ తదితర ప్రాంతాలను పరిశీలించింది. తదుపరి కేంద్ర బృందం కామారెడ్డి పట్టణంలిలిలోని జీఆర్ కాలనీ బ్రిడ్జ్, ఫిల్టర్ బెడ్ పంప్ హౌస్ క్యాజ్వే ప్రాంతాల్లో వరద కారణంగా ఏర్పడ్డ నష్టాలను సమీక్షించింది. అనంతరం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ను వీక్షించారు. కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మాట్లాడుతూ ఆగస్టు 26 నుండి 28 మధ్య మూడురోజుల్లోనే సంవత్సర సగటు వర్షపాతం 40 శాతం అంటే 339.8 మి.మీ. వర్షం కురవడంతో రహదారులు, వంతెనలు, పంటలు, విద్యుత్ లైన్లు, ఇళ్లు దెబ్బతిన్నాయి. జిల్లా యంత్రాంగం అత్యవసర పునరుద్ధరణ చర్యలు చేపట్టి ప్రాణ నష్టం లేకుండా చర్యలు తీసుకుంది" అని వివరించారు. తరువాత బృందం లింగంపేట్, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట మండలాలులిలిలో వరద నష్టాలను పరిశీలించి, చివరగా పోచారం ప్రాజెక్టు డ్యామ్ను సందర్శించింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీవో పార్థసింహారెడ్డి, ఇరిగేషన్ సీఈ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఎమ్మార్వో సునీత, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, పంచాయతీ ఈవో మహేష్ గౌడ్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# గంజాయి డ్రగ్స్ వద్దు..

# బ్రతుకు గమ్యం వైపే ముద్దు..

## సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు తుంగతుర్తి మండలం గాజులగూడెం గ్రామపంచాయతీలో నిర్వహించిన కళాజాత సమావేశంలో తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ యువత గంజాయి డ్రగ్స్ మత్తుకు బానిసలు కావద్దు తల్లిదండ్రులకు భారం కావద్దు అంటూ మాట్లాడినారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత పాన్ మసాలా గుట్కా సారా నిషేధం పైన ప్రజలకు కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము టీం లీడర్ పల్లెల లక్ష్మణకళాబృందం సభ్యులు గంటా బిక్షపతి, గడ్డం ఉదయ్, మాగి శంకర్, పాక ఉపేందర్,మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ.కుందమల్ల నాగలక్ష్మి, ములకలపల్లి మల్లమ్మ. గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అడ్లూరి లక్ష్మణ్పై దుర్భాషలాడిన పొన్నం బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్

## దళితులను అవమానపరిస్తే రాజకీయ పుట్టగతులు ఉండవు:

## యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొండగడుపుల నవీన్

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న):



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన మీడియా సమావేశంలో దళిత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్పై అసభ్య పదజా లంతో మాట్లాడిన పొన్నం ప్రభాకర్పై విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ఈ ఘటనను తుంగతుర్తి యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శి కొండగడుపుల నవీన్ తీవ్రంగా ఖండించారు. సహచర మంత్రి అనే గౌరవం కూడా మరచి దళిత నాయ కుడిని అవమానించడం దళిత సమాజాన్ని కించపరచడమేనని ఆయన తెలిపారు. కేవలం దళితుడు అనే చిన్నచూపుతో పొన్నం మాట్లాడటం నైతికంగా తప్పు అని పేర్కొన్నారు. పొన్నం ప్రభాకర్ తన మాటలను వెంటనే వెనక్కి తీసుకుని, దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని నవీన్ డిమాండ్ చేశారు. ఆ సందర్భంలో పక్కనే కూర్చున్న గడ్డం వివేక్ స్పందించకపోవడం కూడా బాధాకరమని పేర్కొన్నారు. "ఎస్సీ ప్రజాప్రతినిధులు ఒక్కోరు ఒక్కో దిశగా నడిస్తే, ఆ విభజనను ఇతర వర్గాలు రాజకీయంగా ఉపయోగించుకుంటున్నాయి" అని నవీన్ విమర్శించారు. పొన్నం ప్రభాకర్ 24 గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పకపోతే, దళిత సామాజిక వర్గం ఉద్యమాన్ని ఉధృతం చేయడమే కాకుండా పరువునష్టం దావా కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# ఫీజు రియంబర్స్మెంట్పై ప్రభుత్వం హామీ

## దీపావళి వరకు బంద్ వాయిదా వేసిన విద్యాసంస్థలు

హైదరాబాద్ : ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య ప్రభుత్వం ఇచ్చిన హామీతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసుకుంది. ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని సమాఖ్య ప్రతినిధులు కలసి తమ సమస్యలను వివరించారు. అనంతరం వారు సమావేశమై నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వం దీపావళి లోపల రూ.300 కోట్ల బకాయిలను విడుదల చేస్తామని హామీ ఇచ్చింది. దీంతో అక్టోబర్ 13వ తేదీ నుంచి ప్రారంభం కావాల్సిన సమ్మెను, కళాశాలల బంద్ కార్యక్రమాన్ని అక్టోబర్ 23వ తేదీ వరకు (దీపావళి మరుసటి రోజు వరకు) వాయిదా వేయాలని నిర్ణయించారు. అయితే, దీపావళి నాటికి బకాయిలు విడుదల కాకపోతే.. అక్టోబర్ 23న మళ్లీ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటా మని సమాఖ్య స్పష్టం చేసింది. ఇక, దసరా ముందు విడుదల చేసిన రూ.200 కోట్ల బకాయిల్లో సుమారు 70 మైనారిటీ, జనరల్ కళాశాలలకు ఒక్క రూపాయి కూడా అందలేదని సమాఖ్య పేర్కొంది. ప్రభుత్వం వెంటనే నిధుల విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

# జాన్కంపేట్ శివారులో గంజాయి సేవించిన నలుగురు యువకులు అరెస్ట్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులో బహిరంగ ప్రదేశంలో గంజాయి సేవిస్తున్న నలుగురు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. డ్రగ్ డిటెక్షన్ కిట్లతో చేసిన పరీక్షల్లో వారికి పాజిటివ్ ఫలితాలు వచ్చాయని పోలీసులు తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం.. మంగళవారం మధ్యాహ్నం ఎస్సై రమ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, రైతు వేదిక సమీపంలో కొంతమంది యువకులు గంజాయి తాగుతున్నారనే సమాచారం అందింది. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోగా, యువకులు పారిపోడానికి ప్రయత్నించారు. పోలీసులు చాకచక్యంగా వారిని పట్టుకున్నారు. యువకుల వద్ద నుంచి గంజాయి వాసన వస్తుండటంతో, పోలీసులు తక్షణమే డ్రగ్ డిటెక్షన్ కిట్లతో మూత్ర పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో పాజిటివ్ ఫలితాలు రావడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో యువకులు "సిగరెట్లలో గంజాయి నింపి తాగామని" అంగీకరించినట్లు పోలీసులు వెల్లడించారు. పట్టుబడిన వారివద్ద నుండి నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు వినియోగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జాన్కంపేట్ పరిసర ప్రాంతాల్లో అక్రమ గంజాయి వినియోగం, విక్రయాలపై నిఘా మరింత బలోపేతం చేస్తామని పోలీసులు స్పష్టం చేశారు.

# ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు నేటి నుంచి నామినేషన్లు స్వీకరణ

## ఎంపీడీవో ఆర్ రమాదేవి

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

స్థానిక ఎన్నికల నోటిఫికేషన్కు తెలంగాణ హైకోర్టు నుంచి అడ్డంకులు తొలగిపోవడంతో ఎన్నికల సంఘం దూకుడు పెంచింది. తెలంగాణలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. నామినేషన్లు,శాంతి భద్రతలపై ఈసీ కీలక సూచనలు చేసింది.ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని కలెక్టర్లు ఈసీకి వివరించారు.మరోవైపు తెలంగాణలో ఎంపీటీసీ,జడ్పీటీసీ స్థానాలకు గురువారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుందనీ అందులో భాగంగా మొదటి విడతగా మండలంలో 13ఎంపీటీసీ,1జడ్పీటీసీ ఉదయం స్థానాలకు10.30 గంటల నుంచి అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నట్లు ఎంపిడిఓ రురావత్ రమాదేవి పత్రికా ప్రకటనలో తెలిపారు,దీంతో నేటి నుంచి ఎన్నికల ప్రక్రియ యథావిధిగా కొనసాగనుంది.

# ఎనీ టైం మందు...

- పల్లెల్లో జోరుగా బెల్ట్ షాపుల దందా....
- ఎక్సైజ్ శాఖ సిబ్బంది బెల్ట్ షాపులు, బెల్లం దందాకు ఆజ్యం
- అక్రమ బెల్లం రవాణాను చూసి చూడనట్టు వదిలేస్తున్న అన్నీ తెలిసినప్పటికీ ఎక్సైజ్ సిబ్బందిపై ఎస్ హెచ్ ఓ చర్యలు తీసుకోని వైనం





టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలంలో ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ ఎక్సైజ్ అధికారుల కనుసైగల తోనే బెల్ట్ షాపుల వ్యాపారం అధిక ధరలతో మూడుపువ్వులు ఆరు కాయలుగా మారింది. గ్రామాలలో పండుగలు ఒకపక్క మరొక ప్రక్క స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం రావడంతో,లక్షల వ్యయంతో మద్యం అమ్మకాలు జరిపి గ్రామాల్లో అర్ధరాత్రి కూడా మద్యం అమ్మకాలు జరిపి ప్రజలను తాగుబోతులను చేస్తున్నారని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. దీనికి తోడు తుంగతుర్తి ఎక్సైజ్ కార్యాలయంలో పనిచేస్తున్న కొంతమందిసిబ్బంది ఏకంగా ఇతర వ్యక్తులు బెల్లం వ్యాపారం చేస్తుంటే వారికి ఏజెంట్లుగా మారి వారి అక్రమ బెల్లం దందాకు బండ్లు పెట్టి వ్యాపారం కొనసాగిస్తుండగా, తొర్రూర్ కు చెందిన ఎక్సైజ్ టాస్క్ పోర్స్ అధికారులు గడిచిన 10 రోజుల క్రితం గొట్టిపర్తి లో అక్రం బెల్లం రవాణా చేస్తున్న డీసీఎం తో పాటు, పైలట్ గా వెళ్లిన కారు తుంగతుర్తి ఎక్సైజ్ సిబ్బంది కావడం, ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
09-10-2025


## నిబంధనలకు వ్యతిరేకంగా 5 అంతస్తుల భవనం

# సెల్లార్‌లో బేకరీ, లాడ్జింగ్ సీక్రెట్?

- భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్ చౌరస్తాలో ఇంటి నెంబర్ లేని 5 అంతస్తుల నిర్మాణం
- నిబంధనలకు వ్యతిరేకంగా సెల్లార్ నిర్మాణం
- అందులో న్యూ వెంకటేశ్వర బెంగళూరు బేకరీ ఏర్పాటు
- మున్సిపల్ పార్కింగ్ స్థలంలో రాఘవేంద్ర టీ పాయింట్
- పేరుకే శ్రీ రాఘవేంద్ర ఉడిపి ప్యూర్ వెజ్ హొటల్ అందులో ఇండియన్, చైనీస్, తందూరి, మటన్, చికెన్ బిర్యానీ వంటలు, అనుమతులేని లాడ్జింగ్?
- స్థానికులు ఇచ్చిన చికెన్ బిర్యానీ ఆర్డర్ తెచ్చిన గొడవ
- మద్యం మత్తులో రాఘవేంద్ర ఉడిపి హొటల్ యజమాని సుభాష్ శెట్టి అతని బంధువులు స్థానికుల మధ్య ఘర్షణ
- హొటల్ వెనుక రెసిడెన్షియల్ భాగంలో ఉన్న సంతోష్ నగర్ చెందిన ఆకుల లక్ష్మణ్ కన్ను, ముక్కుకు, తీవ్ర గాయాలు, మరో ఇద్దరి పై కర్రలతో దాడి
- భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు.. విచారిస్తున్న టౌన్ సిఐ రమేష్
- ఆలస్యంగా వెలుగు చూసిన కర్ణాటక వాసుల, భువనగిరి స్థానికుల మధ్య వెలుగు చూసిన ఘర్షణ
- స్థానికేతరులు స్థానికులపై మద్యం మత్తులో దాడి?
- చర్చించుకుంటున్న భువనగిరి వాసులు?



అక్రమ సెల్లార్, సెల్లార్లో శ్రీ రాఘవేంద్ర బెంగళూరు బేకరీ షాప్


రాఘవేంద్ర హొటల్ యజమాని సుభాష్ శెట్టి, బంధువులు స్నేహితులు చేసిన దాడిలో గాయపడ్డ ఆకుల లక్ష్మణ్

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి జిల్లా ప్రతినిధి

కర్ణాటక రాష్ట్రానికి చెందిన వాసులు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న శ్రీ రాఘవేంద్ర ఉడిపి హొటల్ సహజంగా శాఖాహార (ప్యూర్ వెజ్) హొటల్స్ దక్షిణ భారత దేశంలో రుచికరమైన శాఖాహార భోజనానికి, టిఫిన్లకు ప్రసిద్ధి చెందింది. కేవలం శాఖాహార వంటకాలు మాత్రమే అందిస్తుంది. కానీ కర్ణాటక కు చెందిన ఉడిపి వ్యాపారస్తులు వ్యాపార దృక్పథంతో డబ్బు సంపాదనే ధ్యేయంగా శ్రీ రాఘవేంద్ర ఉడిపి హొటల్ లో నాన్ వెజ్ ఇండియన్, చైనీస్, తందూరి, మటన్, చికెన్ బిర్యాని వంటకాలను వినియోగదారులకు అందిస్తూ చరిత్ర సృష్టిస్తు న్నారు. అందులో లాడ్జింగ్ సౌకర్యం కూడా కల్పిస్తు కల్పిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రమాదకర జగదేకపూర్ చౌరస్తా పక్కన టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా స్థానిక వ్యాపారి ఐదు అంతస్తుల భవనాన్ని నిర్మించారు. అందులో హెచ్ఎండిఏ, మున్సిపల్ అధికారులు అనుమతులు లేకుండా అండర్ గ్రౌండ్ సెల్లార్ ను నిర్మించారు. అందులో కర్ణాటక (ఉడిపి) ప్రాంతానికి చెందిన హొటల్ యజమాని సుభాష్ శెట్టి న్యూ వెంకటేశ్వర బెంగళూరు బేకరీ పేరిట బేకరీ షాప్ ను ఏర్పాటు చేశారు, అంతేగాక మున్సిపల్ స్థలంలో శ్రీ రాఘవేంద్ర టీ పాయింట్లు ఏర్పాటు చేసి తన వ్యాపారాన్ని నిర్వహించుకుంటున్నారు. అంతేగాక చాళుక్య గ్రాండ్, మల్టీ కుషిన్ రెస్టారెంట్ పేరుతో ఇండియన్ చైనీస్ తందూరి మటన్ చికెన్ బిర్యాని లను వినియోగదారులకు అందజేస్తున్నారు. అదేవిధంగా లాడ్జింగ్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నారు. ప్రధాన కూడలిలో (డెత్ కార్నర్) సిగ్నల్ చౌరస్తాలో కలిగి ఉన్న భవన నిర్మాణం, హెచ్ఎండిఏ, మున్సిపల్ నిబంధనలకు అనుగుణంగా నిర్మాణం చేయబడిందా లేదా అన్న విషయంపై తనిఖీలు నిర్వహించాల్సిన మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు కళ్ళు ఉన్న కబోదులుగా వివరించడంతో కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఉడిపి వ్యాపారులు తమ వ్యాపారాలను విస్తరింప చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆలస్యంగా కర్ణాటక (ఉడిపి) ప్రాంతానికి చెందిన యజమాని సుభాష్ శెట్టి అతని పార్ట్నర్స్ లు కలిసి లక్షలాది రూపాయల అడ్వాన్స్, నెలకు మూడున్నర లక్షల అద్దె చెల్లించేందుకు భవన యజమానితో అగ్రిమెంట్ చేసుకుని అక్కడి వ్యాపారస్తులు వ్యాపారాన్ని నిర్వహించుకుంటున్నారు. ఈ క్రమంలో శ్రీ రాఘవేంద్ర హొటల్ యజమాని సుభాష్ శెట్టి అతని బంధువులు దసరా పండుగ దావత్ ను హొటల్ లో నిర్వహించుకుంటున్నారు. ఈ క్రమంలో హొటల్ వెనుక కలిగిఉన్న రెసిడెన్షియల్ ఫ్యామిలీస్ నివసిస్తుంటారు. చికెన్ బిర్యాని ఆర్డర్‌ను గత 6వ తేదీ రాత్రి బుక్ చేసుకున్నారు. ఈ క్రమంలో దసరా దావత్ చేసుకున్న ఆకుల లక్ష్మణ్ అతని ఇద్దరు స్నేహితులు, ముందస్తుగా ఆర్డర్ ఇచ్చిన చికెన్ బిర్యాని కోసం శ్రీ రాఘవేంద్ర హొటల్లో వెళ్లారు. అప్పటికే హొటల్ యజ మాని సుభాష్ శెట్టి, అతని బంధువులు, స్నేహితులు, అప్పటికే మద్యంతో దావత్ చేసుకొని దసరా పండుగ వేడుకలను జరుపుకుంటున్నారు. ఈ క్రమంలో ఆకుల లక్ష్మణ్, బుర్ర రాకేష్, మరో స్నేహితుడు ముందస్తుగా ఇచ్చిన చికెన్ బిర్యాని ఆర్డర్ విషయంలో వారి ఇరువురి మధ్య మాట మాట పెరిగి ఘర్షణ చోటుచేసుకున్న వివరాలు ఆలస్యంగా వెలుగు చూశాయి. హొటల్ యజమాని సుభాష్ శెట్టి, అతని బంధువులు స్నేహితులు తొమ్మిది మంది ఉండగా, ఆర్డర్ ఇచ్చిన చికెన్ బిర్యాని కోసం వచ్చిన వారు ఆకులు లక్ష్మణ్ మరో ఇద్దరు స్నేహితులు మాత్రమే. వారి మధ్య మాట మాట పెరిగి తీవ్ర ఘర్షణకు దారితీసింది. ఈ వర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకునే ంతవరకు వెళ్ళింది. వారు చాలామంది ఉండటంతో కర్రలతో గుప్తంగా కొట్టుకోవడంతో ఆకుల లక్ష్మణ్ ముఖంపై కుడి కన్నుపై, ముక్కుపై పెదవులపై ముఖంపై పిడిగుద్దుల వర్షం కురియడంతో గాయాల పాలయ్యారు, మరో అతని ఇద్దరు స్నేహితులపై కూడా కర్రలతో దాడి చేశారని ఆరోపిస్తూ ఆకుల లక్ష్మణ్, అతని స్నేహితుడు బుర్ర రాకేష్ లో భువనగిరి టౌన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న భువనగిరి టౌన్ సిఐ రమేష్ మీ చరణ్ చేపట్టారు. విచారణకు సుభాష్ శెట్టి ఒక్కడే టౌన్ కి రాగా ఘర్షణలో పాల్గొన్న అతని బంధువులు, స్నేహితులు సిఐ ముందుకు రాకపోవడం గమనార్హం. జగదేకపూర్ చౌరస్తాలో చేపట్టిన హొటల్ నిర్మాణం వెనుక భువనగిరి సంతోష్ నగర్ రెసిడెన్షియల్ ఏరియా కలిగి ఉంది, ఈ ప్రాంత గల్లీలో గృహవాసాలు, స్కూల్ కి వెళ్లే పిల్లలు. నిభాస ప్రాంతాలు కలిగి ఉన్నాయి. హైదరాబాద్ ప్రధాన రహదారిలో కలిగి ఉన్న జగదేవ్ పూర్ చౌరస్తాలో చేపట్టిన హొటల్ భవననిర్మాణం నిబంధనల మేర నిర్మించబడదా, సెల్లార్ నిర్మాణానికి మున్సిపల్ అధికారులు ఇచ్చారా, ఇస్తే పార్కింగ్ కోసం వినియోగిస్తు న్నారా, లేక కమర్షియల్ దుకాణాలు పెట్టి వినియోగిస్తున్నారా అన్న విషయాలపై మున్సిపల్ అధికారులు తనిఖీ చేయాల్సింది. చేపట్టి చౌరస్తా ఎదురుగా తమ వ్యాపారాలు నిర్వహించాల్సిన హొటల్ కిరాయి యజమానులు దొడ్డిదారిన గృహ ఆవాసాల మధ్య అక్రమంగా ఇతరుల భూమిని కబ్జా చేసి రహదారి ఏర్పాటు చేసుకొని లాడ్జింగ్ కోసం రహస్యంగా వచ్చే వారి రాకపోకలు, ప్రధాన రహదారి చేసుకుని వారి కార్యక్రమాలను నిర్వహించుకోవడంతో సంతోష్ నగర్ ఆవాసాల ఫ్యామిలీలు అసౌకర్యానికి గురవుతున్నారని ఆరోపిస్తున్నారు.

### హొటల్ నడపడానికి అవసరమైన లైసెన్సులు ఉన్నాయా?

హొటల్ నడపడానికి ఈ క్రింది అనుమతులు తప్పనిసరి
మున్సిపల్ భవన అనుమతి
షాప్స్, ఎస్టాబ్లిష్‌మెంట్స్ రిజిస్ట్రేషన్
ఫుడ్ సేఫ్టీ లైసెన్స్
హెల్త్ ట్రేడ్, ఫైర్ సేఫ్టీ అనుమతులు
పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ క్లియరెన్స్
లేబర్ రిజిస్ట్రేషన్, ఈఎస్ఐ, పీఎఫ్ రికార్డులు
ఇంటర్‌స్టేట్ మైగ్రెంట్ వర్క్‌మెన్ లైసెన్స్
ఈ పత్రాలు ఉన్నాయా? లేవా? అనే అంశంపై అధికారులు ఇంకా స్పష్టత ఇవ్వలేదు.


హొటల్ వెనుక భాగంలో ఆక్రమించుకున్నా స్థలంలో సెల్లార్ రహదారి, గృహవాసాలకు ఇబ్బందులు

## జాతీయ భద్రతలో రాజీపడ్డ కాంగ్రెస్

### ముంబై దాడులకు ఎందుకు ప్రతీకారం తీర్చుకోలేదు

### ప్రతీకారం తీర్చుకోకుండా అడ్డుకున్నదెవరు

### తమకు జాతీయ భద్రతే ముఖ్యమన్న ప్రధాని మోడీ

ముంబై : 2008 ముంబై ఉగ్రవాద దాడుల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన 'బలహీనత'ను ప్రదర్శించిందని ప్రధాని మోడీ ఆరోపించారు. నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ఈ రోజు ప్రధాని నరేంద్రమోడీ బుధవారం ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ హయాంలోని యూపీఏ పాలనపై విమర్శలు గుప్పించారు. అప్పటి రాజకీయ నిర్ణయాలు మరో దేశం నుంచి వచ్చిన ఒత్తిడి ద్వారా ప్రభావితమయ్యాయని ఆరోపించారు. ముంబై దేశంలోని అత్యంత శక్తివంతమైన నగరాల్లో ఒకటి అని, అందుకే ఉగ్రవాదులు 26/11 దాడులకు తెగబడ్డారని అన్నారు. ఇటీవల, కాంగ్రెస్ మాజీ హోం మంత్రి పి. చిదంబరం ముంబై ఉగ్రదాడుల గురించి మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల ఒత్తిడి వల్ల తాము పాకిస్తాన్‌పై దాడి చేయలేదని చెప్పారు. ముంబై దాడుల తర్వాత మన భద్రతా దళాలు పాకిస్తాన్‌పై దాడి చేయడానికి సిద్ధమయ్యాయని, కానీ వేరే దేశం ఒత్తిడి కారణంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భద్రతా బలగాలను ఆపిందని చిదంబరం అన్నారు. దీనిపై ప్రధాని మోడీ మాట్లాడుతూ.. ఏ దేశం ఒత్తిడి తెచ్చిందో వెల్లడించాలని కాంగ్రెస్‌ను డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం కారణంగా భారత్ తీవ్రంగా నష్టపోయిందని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ బలహీనత ఉగ్రవాదుల్ని బలపరిచిందని, ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా దేశం పదే పదే ఉగ్రవాదానికి మూల్యం చెల్లించాల్సి వచ్చిందన్నారు. ఉగ్రదాడి అనంతరం సైనిక చర్యను అడ్డుకుంటూ ఆనాడు నిర్ణయం తీసుకున్నదెవరో చెప్పాలని కాంగ్రెస్‌ను నిలదీశారు. దేశంలో అత్యంత శక్తివంతమైన నగరాల్లో ముంబై ఒకటి కావడంతోనే ఉగ్రవాదులు దానిపై దాడి చేశారన్నారు. నాటి నిర్ణయం ఎవరు తీసుకున్నారో కాంగ్రెస్ చెప్పాలని, దేశ ప్రజలకు ఈ విషయం తెలియాలని అన్నారు. కాంగ్రెస్ చూపించిన బలహీనతే ఉగ్రవాదులకు బలంగా మారిందన్నారు. జాతీయ భద్రత విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీపడిందని ఆక్షేపించారు. తమ ప్రభుత్వానికి దేశం, దేశ పౌరుల భద్రతే అత్యంత ముఖ్యమని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టామని గుర్తు చేశారు. ఉగ్రవాదంపై తమ ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటుందనడానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు. మన దేశ భద్రత, పౌరుల భద్రత కన్నా మరేది ముఖ్యం కాదని మోడీ అన్నారు. పహల్గామ్ దాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ ప్రస్తావిస్తూ, నేటి భారతదేశం తన శత్రువులను వారి ఇళ్లలోకే వెళ్లి హతమారుస్తోందని ప్రధాని అన్నారు. నవీ ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ 'వికసిత్ భారత్'ను ప్రతిబింబించే ప్రాజెక్ట్ అని ప్రధాని అన్నారు. కొత్త విమానాశ్రయం ద్వారా మహారాష్ట్రలోని రైతుల ఉత్పత్తులు మిడిల్ ఈస్ట్, యూరప్ మార్కెట్లతో అనుసంధాని ంచబడుతాయని చెప్పారు.

## మయన్మార్‌లో తీవ్ర విషాదం

### బౌద్ధ ఉత్సవంపై బాంబులతో దాడి

### 24 మంది మృత్యువాత..47మందికి తీవ్ర గాయాలు

న్యూఢిల్లీ: మయన్మార్‌లో విషాదం చోటుచేసుకుంది. బౌద్ధ ఉత్సవంపై పారాగ్లైడర్ బాంబు దాడి జరిగింది. ఈ ఘటనలో 24 మంది మృతి ప్రాణాలు కోల్పోయారు. 47 మంది గాయపడ్డారు. గుమిగూడిన జనంపై రెండు బాంబులు వేయడంతో 24 మంది చనిపోయారని జుంటా వ్యతిరేక పీపుల్స్ డిఫెన్స్ ఫోర్స్‌కు చెందిన స్థానిక అధికారి తెలిపారు. 47 మంది గాయపడ్డారని చెప్పారు. బౌద్ధ మూలాలతో కూడిన జాతీయ సెలవుదినం అయిన థాడింగ్యుట్ పండుగ కోసం సోమవారం సాయంత్రం చాంగ్ యు టౌన్‌షిప్‌లో సుమారు 100 మంది గుమిగూడి ఉండగా ఈ దాడి జరిగింది. థాడింగ్యుట్ పండుగను లైట్ల పండుగ అని కూడా పిలుస్తారు.

# వైన్స్‌లో 'నిల్'.. బెల్ట్ షాపుల్లో 'ఫుల్'?

### చిన్నగూడూరులో బహిరంగంగా మద్యం అక్రమాలు మౌనంగా ఎక్సైజ్ శాఖ !

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

చిన్నగూడూరు మండలంలో మద్యం అక్రమాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. వైన్స్ షాపుల్లో బీరు దొరకకపోయినా, పక్కనే ఉన్న బెల్ట్ షాపుల్లో అన్ని బ్రాండ్లు "ఫుల్‌గా" అందుబాటులో ఉన్నాయి. ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నా... ఎక్సైజ్ శాఖ మాత్రం గాఢనిద్రలోనే ఉంది.



### పిర్యాదులు మిన్న.. చర్యలు సున్నా

స్థానికులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు కళ్లుమూసుకున్నారు. ఎంఆర్‌పీ ధర కంటే రూ.100–రూ.150 ఎక్కువ వసూలు చేస్తున్నా తనిఖీలు లేవు. "ఎక్కడ ఫిర్యాదు చేసినా స్పందన లేదు" అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పేద కుటుంబాల జీవితం సతమతం

రోజువారీ సంపాదన అంతా బెల్ట్ షాపులకే వెళ్తోంది. కుటుంబ గొడవలు, అప్పులు, మత్తులో సంఘటనలు పెరిగిపోతున్నాయి. మహిళలు పలుసార్లు ఆందోళనలు చేసినా అధికారుల వైఖరి మారలేదు.

### తెర వెనక ఎక్సైజ్ మద్దతు?

కొన్ని బెల్ట్ షాపులు అధికారుల ఆశీర్వాదంతోనే నడుస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. "లంచం ఇస్తే రక్షణ, ఫిర్యాదు చేస్తే బెదిరింపు"! అనే వాతావరణం ఏర్పడిందని ప్రజలు చెబుతున్నారు.

### వైన్స్ కంటే రెట్టింపు బెల్ట్ షాపులు

చిన్నగూడూరులో అధికారికంగా ఐదు వైన్స్ షాపులు మాత్రమే ఉన్నా, ఇరవైకి పైగా బెల్ట్ షాపులు బహిరంగంగా వ్యాపారం చేస్తున్నాయి. ప్రతి వీధి, ప్రతి మూలలో కనీసం ఒక అక్రమ దుకాణం కనిపిస్తోంది. రాత్రివేళల్లో నిశ్శబ్దంగా అమ్మకాలు సాగుతున్నాయి.




### వీరభద్ర వైన్స్! ఉదాహరణ

వైన్స్ షాపుల్లో ఐబీ, కింగ్‌ఫిషర్ బీరు కరువైపోయినా, పక్కనే ఉన్న బెల్ట్ షాపుల్లో అదే బ్రాండ్లు అధిక ధరలకు అందుబాటులో ఉన్నాయి. ఎంఆర్‌పీ రూ.150 బీరు, రూ.250కి అమ్ముతున్నా రని స్థానికులు చెబుతున్నారు. "వైన్స్‌లో నిల్ –బెల్ట్‌లో ఫుల్!" అని ప్రజలు వ్యంగ్యంగా అంటున్నారు.

### ప్రజల ప్రశ్న -ఎప్పుడు చర్యలు?

"ఎక్సైజ్ శాఖ ఎప్పుడు మేల్కొంటుంది?""ఇంకా ఎన్ని కుటుంబాలు నాశనం కావాలి?" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మహిళా సంఘాలు, సామాజిక కార్యకర్తలు అక్రమ మద్యం వ్యాపారంపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

### ప్రజల వాయిస్

"మద్యం బారిన పడుతున్న కుటుంబాలను కాపాడండి. బెల్ట్ షాపులు మూసివేయండి!" చిన్నగూడూరు ప్రజలు

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999